## రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీల చట్టం ఒక చరిత్ర

మండల పరిషత్, మున్సిపల్ స్కూల్స్ విషయానికి వస్తే వారికి సొంత మార్గదర్శకాలు ఉన్నాయి. గతంలో అనేక కోర్టు కేసులు, కంటెమ్ట్ ఆఫ్ కోర్టు కూడా ఉన్నాయి. అందేకే ఏకీకృత చట్టం తీసుకురావాలని భావించాం.

**గత ప్రభుత్వంలో అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలు**

గత ప్రభుత్వంలో అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలు చేశారు. ఒక పద్ధతిని పాటించకుండా ఇష్టారాజ్యంగా చేశారు. ఎన్నికల సమయంలో కూడా 1100 మంది ఉపాధ్యాయులను ఏకపక్షంగా ట్రాన్స్ ఫర్ చేశారు. కోర్టు జోక్యం చేసుకుని రద్దు చేయడం జరిగింది. కావాలని కొంతమందిపై రాజకీయ కక్షతో బదిలీలను నిలిపివేశారు. గడచిన ఐదేళ్లలో అనేక లిటిగేషన్స్ వచ్చాయి. అనేకసార్లు కోర్టులు కూడా జోక్యం చేసుకున్నాయి. ఒక యాక్ట్ తీసుకువచ్చి పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలనే లక్ష్యంతో పనిచేశాం. రాజకీయ జోక్యాన్ని నివారించాల్సిన అవసరం ఉంది. బోధనపైనే ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఈ ఆన్ లైన్ ద్వారా ట్రాన్సపరెన్సీ, అకౌంటబులిటీ కూడా తీసుకువస్తాం. గ్రీవెన్స్ రిడ్రెసెల్ మెకానిజం కూడా ఈ బిల్లులో పొందుపర్చడం జరిగింది. గైడ్ లైన్స్ ఎఫెక్టివ్ గా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్నాం.

**అందరితో చర్చించిన తర్వాతనే యాక్ట్ ను తీసుకువచ్చాం**

గతంలో గైడ్ లైన్స్ లీగల్ గా బలహీనంగా ఉండేవి. ఈ యాక్ట్ ద్వారా బలంగా ఉంటాయి. స్థిరత్వం ఏర్పడుతుంది. ఎన్ ఫోర్స్ బులిటీ నూటికి నూరుశాతం చేయవచ్చు. పారదర్శక విధానంతో ఉపాధ్యాయుల సీనియారిటీ, తదితర విషయాలు తెలుసుకోవచ్చు. గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్ష చట్టాలు ఈ కూటమి ప్రభుత్వం రూపొందించడం లేదు. ఒక సంస్కరణ తీసుకురావాలంటే అందరితో చర్చించడం జరుగుతోంది. ఇప్పటికే అనేక ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాం. వైసీపీ సంఘంతో కూడా చర్చించాం. ట్రాన్స్ ఫర్ గైడ్ లైన్స్ కూడా అందుబాటులో ఉంచడం జరిగింది. జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువచ్చి ఈ యాక్ట్ ను అమలుచేయాలని భావించాం. ప్రమోషన్స్ చాలా పారదర్శకంగా చేస్తాం. ఉపాధ్యాయుల నుంచి కూడా అభిప్రాయసేకరణ చేశాం. 7,735 సలహాలు వచ్చాయి. అవన్నీ పరిగణనలోకి తీసుకుని ముసాయిదాను రూపొందించడం జరిగింది. పొరుగు రాష్ట్రాల్లో కూడా పరిశీలించడం జరిగింది. కర్ణాటక, ఉత్తరాఖండ్, అస్సాంలో ఈ టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ అమల్లో ఉంది.

**పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా**

తండాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుంచి మున్సిపాలిటీల వరకు విద్యార్థులకు సమర్థమైన ఉపాధ్యాయులను అందించాలి, మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ యాక్ట్ ను రూపొందించడం జరిగింది. ఐటీడీఏ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు అదనపు పాయింట్స్ ఇచ్చి ప్రోత్సహించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి ఎగ్జిక్యూట్ చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్ పారదర్శకంగా రూపొందిస్తున్నామన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కూడా జారీచేస్తామన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ముఖ్యం. గతంలో ఉపాధ్యాయుల నియామకాల్లో, బదిలీల్లో అవినీతి, అక్రమాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ తీసుకువచ్చిన చట్టం మంచి చట్టమని అన్నారు. బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. ఉన్నత విలువలు, ఉన్నత విద్య అభ్యసించిన వ్యక్తికి విద్యాశాఖ అప్పగించడం ఏపీకి మంచిదని అన్నారు. పలు సూచనలు చేశారు. ఏపీ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

## వాడిని ఎన్ కౌంటర్ చేస్తారా.... మాకు అప్పగిస్తారా ?

పారేసిన రాక్షసుడిని ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.

**నిందితుని అరెస్టు....** మునగపాక మండలంలోని నాగులాపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో అడుగుపెట్టిన పోలీసులకు కళ్లు బైర్లు కమ్మాయి. ఇళ్లంతా రక్తపు మడుగులా ఉంది. మృతి చెందిన హిజ్రాను ఈ ఇంటిలో ముక్కలు గా నరికినట్లు తెలుస్తుంది. హత్య ఒక్కరు చేసారా ? లేక ఇద్దరు ముగ్గురు చేసారా అన్నది పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది. కాగా మృతురాలి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమను పోషించే దీపిక ను ముక్కలుగా నరికిన దోషికి ఉరిశిక్ష వేయాలని కోరారు.

**దోషిని కఠినంగా శిక్షిస్తాం - ముఖ్యమంత్రి**

హిజ్రాను దారుణంగా నరికి చంపిన దోషిని కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న ఆయన హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి మాట్లాడారు. త్వరితగతిన దర్యాప్తు చేయాలని ఆదేశించారు. బాధిత కుటుంబంకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాగా 24 గంటలలో కేసును ఛేదించిన పోలీసులపై ప్రశంసలు కురుస్తున్నాయి.

## 30న లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం

వీఐపీలకు, ఇతరులకు అంతరాలయ దర్శనం కల్పించాలా లేదా అనే అంశంపై రాష్ట్ర అధికారులతో మాట్లాడిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే 29వ తేదీ రాత్రి 6.00 గంటల నుంచే సాధారణ దర్శనాలు నిలిపివేస్తామనే విషయాన్ని భక్తులకు తెలియపరచాలని అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, ఇతర ఏడీసీపీలు, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఇతర అధికారులతో కలిసి స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం సాయంత్రం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చందనోత్సవం వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిక్కెట్ల విక్రయ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నగర పరిధిలోని అనుకూల ప్రాంతాల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిర్ణీత సమయంలోగా టిక్కెట్ల విక్రయాల ప్రక్రియను పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రూ.1500, రూ.1,000, రూ.300 ధరల మేరకు టిక్కెట్ల జారీ ప్రక్రియను ప్రణాళికాయుతంగా చేపట్టాలన్నారు. టిక్కెట్టుపై హోలో గ్రామ్, వాటర్ మార్కు వచ్చేలా రూపొందించాలని సూచించారు. రూ.1,500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే నీలాద్రి గుమ్మం వద్ద నుంచి దర్శనానికి అనుమతిస్తారని స్పష్టం చేశారు. అంతరాలయ దర్శనాలను గంటకే పరిమితం చేశామని, అనువంశి ధర్మకర్తలకు, ఇతర అత్యంత ప్రముఖులకు మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. తర్వాత వచ్చిన వారికి అంతరాలయ దర్శనాలు ఉండబోవని తేల్చిచెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కొండపైకి వాహనాల రాకపోకలను గణనీయంగా తగ్గించాలని, ఆ మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని పోలీసు విభాగ అధికారులకు చెప్పారు. హనుమంతవాక వైపు నుంచి పాత గోశాల వరకు అక్కడ నుంచి అడవివరం వరకు రెండు పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని.. అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని హనుమంతువాక మార్గం వైపు, అడవివరం వైపు వీలైనన్ని పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఈ విషయంపై పోలీసు అధికారులు సంయుక్త పరిశీలన చేసి తుది చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. పరిమిత సంఖ్యలో వెహికల్ పాస్లు జారీ చేయాలని చెప్పారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కొండ దిగువ నుంచి పైకి తరలించేందుకు.. దర్శనం అయిపోయిన తర్వాత కొండ దిగువన దించేందుకు అనువుగా తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని, ఎక్కడికక్కడ క్యూలైన్లలో విరివిగా తాగునీటి కేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గతం కంటే రెట్టింపు సంఖ్యలో వైద్య శిబిరాలను పెట్టాలన్నారు. మరుగుదొడ్లు ఇతర వసతులు సమకూర్చాలని చెప్పారు. వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించేందుకు పాసులను మంజూరు చేయాలని, ప్రయివేటు వాహనాలను కొండపైకి అనుమంతించరాదని స్పష్టం చేశారు. పరిశుభ్రతా చర్యలు పక్కాగా చేపట్టాలన్నారు. ఎక్కడిక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్ని విభాగాల అధికారులు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. పూర్తి పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**కొండపై అదనపు పార్కింగ్ ప్రదేశం, పోలీస్ ఔట్ పోస్టుపై సూచన**

పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు సింహాచలం కొండపై అదనపు పార్కింగ్ ప్రదేశాన్ని అభివృద్ధి చేయాలని, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేయగా సంబంధిత చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి అనుసంధానం చేస్తూ... సెంట్రలైజడ్ పబ్లిక్ అడ్రస్ సిస్టం పెట్టాలని, కొండ మార్గంలో, మెట్ల మార్గంలో విరివిగా మైక్ హారన్లు పెట్టాలని అధికారులకు సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు ఇతర అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలని, చందనోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ కమిషనర్ బాగ్చీ పలు అంశాలపై మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ప్రదేశాల గుర్తింపు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై సూచనలు జారీ చేశారు.సమావేశంలో దేవాదాయ, పోలీసు, జీవీఎంసీ, విద్యుత్, వైద్య, రవాణా, ఆర్టీసీ, రెవెన్యూ తదితర విభాగాల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.oo

## నిబంధనలు పాటించని క్వారీ వాహనాలు సీజ్

ప్రజల ప్రాణాలు, ఆస్తులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భారీ వాహనాలు నిబంధనల మేరకు మాత్రమే సరుకులు తీసుకువెళ్లాలని, అధిక లోడు, మితిమీరిన వేగం అనుమతించబడవని తెలిపారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని, వారు కూడా నిబంధనలు పాటించేలా నియంత్రించాలన్నారు. వాహనాలు అరవై కిలోమీటర్లకు మించి వేగంతో వెళ్లకూడదని, క్వారీలు ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే పనిచేయాలన్నారు. పట్టణం లోనికి, ఇతర మార్గాలలోనికి ప్రవేశించకుండా వారికి నిర్దేశించిన మార్గంలో మాత్రమే రవాణా చేయాలని తెలిపారు. రాంబిల్లి నావల్ బేస్, జాతీయ రహదారుల అధికారులు వారికి అవసరమైన మెటీరియల్ తీసుకొని అధికలోడుతో వచ్చే వాహనాలను నియంత్రించాలని, వారు కూడా వాహనాల రవాణాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనుమతి లేని మైనింగుపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని గనులశాఖ అధికారులను, అక్రమ మైనింగు సమాచారం అందించని క్షేత్ర స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అధికలోడు, అధికవేగం, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనాలను పై చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ, రవాణాశాఖ అధికారులకు తెలిపారు. తీసుకున్న చర్యలపై వారం రోజులలో నివేదిక సమర్పించాలన్నారు. క్వారీల నుండి భారీ వాహనాల రవాణాకు ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గం పనులు త్వరగా మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, డిఎస్పి వి.మోహనరావు, జిల్లా రవాణా అధికారి మనోహర్, పంచాయతీ రాజ్ ఇఇ కె.వి. నాయుడు, మైన్స్ అండ్ జియోలజీ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, రెవిన్యూ, విజిలెన్స్, పోలీసు, రవాణాశాఖ సిబ్బంది, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పేర్లు మార్పు గురించి మాట్లాడే అర్హత అమర్‌కు లేదు

మీ అవినీతి భోగాతాలు రాష్ట్రాన్ని నాశనం చేసిన విషయం, ప్రజలపై అప్పులు బారాలు, పన్నుల భారం వేసే విషయం ప్రజలు ఇంకా మరిచిపోలేదని మీ రాజకీయ పబ్బం నడుపుకోవడానికి ప్రజల్లో వైమాష్యాలు సృష్టించవద్దని అన్నారు. మీ 5 సంవత్సరాల పరిపాలనలో అనకాపల్లి జిల్లాని సర్వనాశనం చేసావు కాబట్టే ప్రజలు తరిమి వేసారని, విశాఖపట్నం ను నాశనం చేశారని, ప్రభుత్వ భవనాలు భూములు తాకట్టు పెట్టి గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అవినీతి కార్యక్రమాలకి పాల్పడ్డారని, ఇంకా మీ మాటలు నమ్మే పరిస్థితి విశాఖ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. గత ఎన్నికల్లో కూడా వైసీపీకి బుద్ధి చెప్పినా కోడిగుడ్డు మంత్రులు మార్పు లేదని, ఇకనైనా వాస్తవ పరిస్థితులు తెలుసుకొని మాట్లాడితే భవిష్యత్తులోనైనా రాజకీయ భవిష్యత్తుకి అవకాశం ఉంటుందని వెంకటరావు అమర్నాథ్ కి హితవు పలికారు.

## 20వ తేదీ నుండి అంగన్వాడీలకు ప్రత్యేక శిక్షణ

హుకుంపేట, మార్చి 19, ప్రభాతవార్త

ఈ నెల20వ తేదీ నుండి అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిడిపిఓ బాలచంద్రామణి దేవి ప్రకటనలో తెలిపారు. విద్యను అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న6 సంవత్సరాల పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పోషణ మరియు విద్యను అందించడంలో కార్యకర్తలకు శిక్షణ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా బాలలకు ఇంట్లో ఉన్నటువంటి తల్లితండ్రులు ఎంత పరిమాణంలో ఆహార అందించాలి నాణ్యాతా పరిమాణం పరిశుభ్రత కోసం తల్లులకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమము లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.20,21,22, నిర్వహించే శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉంటుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

## జల్ జీవన మిషన్ బోర్ లు వేశారు .ఇంటింటా సరఫరా ఇవ్వటం మరిచారు.



చింతపల్లి మార్చి 19 ప్రభాతవార్త.

సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ సచివాలయం -2 లో నిరసన కార్యక్రమం చేపట్టి సచివాలయం సిబ్బందికి వినతి పత్రం ఇచ్చారు. మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న చింతపల్లి మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ మాట్లాడుతూ మండలం లోని చౌడు పల్లి పంచాయతీ సచివాలయం పరిధి గ్రామాల్లోని అనేక సమస్యలపై ఉన్నాయని,ఆయా గ్రామాల ప్రజలు సిపిఎం పార్టీ నాయకులతో విన్నవించారన్నారు. జల్ జీవన్ మిషన్లో మండలం మొత్తం చాలా అవకతవకలు జరిగాయని ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేని పనులు చేశారని , గుత్తేదారులకు సొమ్ము చేసు కోవడానికి తప్ప ఎటువంటి ప్రయోజనం లేదనిఆరోపించారు. పిన్న కొత్తూరు గ్రామంలో జల జీవన్ మిసన్ ద్వారా మంచినీరు సదుపాయం కల్పిస్తామని నేటికి పనులు పూర్తి చేయకుండా బోరు వేసి ఇంటింటికి పైపులు వేసి విద్యుత్ మోటర్ కనెక్షన్ ఇస్తామని ట్యాంక్ కట్టకుండా మధ్యలో నిలిపివేసారన్నారు. ఇదే గ్రామంలోకాకుండా అనేక గ్రామంలో ఇదే తీరు ఉందని మండిపడ్డారు. అందువలన గ్రామస్తులు మంచినీళ్లు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు. అంతే కాకుండా ఆ గ్రామంలో సిసి రోడ్ . కమ్యూనిటీ హాళ్ళు లేవు, కొత్తగా నిర్మించిన అంగన్వాడి భవనం కూడా పూర్తి చేయకుండా మధ్యలో ఆపేసారని అలాగే ఆయా గ్రామాల్లో పోడు భూములు పట్టాలు ఇవ్వలేదని అలాగే ఆ గ్రామంలో పిటిసి తెగకు చెందిన వారికి ఇస్తున్న ప్రత్యేక గృహాలకు సంబంధించి కొంతమందికి మాత్రమే ఇచ్చారని అర్హులైన వారు ఇంకా చాలామంది ఉన్నారని అందరికీ పిఎంజేవై ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సమస్య గ్రామాలో లేకుండా తక్షణమే అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని, డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాంగి రాజు, జి మల్లేష్ జీ లక్ష్మయ్య జీ పాపారావు తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలోనే అంగన్వాడీ కేంద్రం

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త



చికిలింత పంచాయితీ లోతావారి వీధి గ్రామంలో ఇటీవల అంగన్వాడీ కేంద్రం మంజూరై ఏర్పాటు జరిగింది. భవనం లేక రామాలయంలోనే కొనసాగుతుంది. అంగన్వాడీ కేంద్ర భవనానికి స్థలం ఇవ్వడానికి గ్రామస్తులు పంచాయితీ సర్పంచ్ సూరిబాబుకు లిఖిత పూర్వకంగా ఇచ్చామన్నారు. సచివాలయం ద్వారా ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలు పంపుతామని సర్పంచ్ అన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈకేంద్రం ద్వారా గర్భవతులు బాలింతలు ఐదుగురు, టెక్ హోమ్ రేషన్ ఏడుగురు, ప్రీ స్కూల్ చిన్నారులు 11 మందికి పోషకాహారం అందిస్తున్నట్లు వర్కరు గోము నూకరత్నం తెలిపారు

## జి. కొత్తపల్లి గ్రామంలో పశువులకు టీకాలు



రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాత వార్త

వంచంగి పంచాయితీ జి.కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్రాబు పద్మావతి అధ్యక్షతన పశువైద్యాధికారి డా. తరుణ్ కుమార్ ఆదేశాలుతో బుధవారం సచివాలయ పశు వైద్య సహాయకులు టి.రవికుమార్,సి. హెచ్. వెంకటేష్ 94 తెల్ల, నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఎఫ్. యం. డి టీకాలను వేయడం జరిగింది. అమినాబాద్ గ్రామంలో 29 తెల్లజాతి పశువులకు సచివాలయ సహాయకులు చప్పా వీరబాబు, టి. రవికుమార్ టీకాలను వేశారు. వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా పశువులకు త్రాగునీటిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారి డా. తరుణ్ కుమార్ సూచిస్తున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వంగా కలసిన ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు

ముంచంగిపుట్టు మార్చి 19,(ప్రభాతవార్త)



తాడేపల్లిలోని మాజీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డిని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి అల్లూరి జిల్లా లో ప్రస్తుత రాజకీయాల విషయాలను, కూటమి ప్రభుత్వ ంలో ఎదుర్కొంటున్న సమస్యలను తాజా రాజకీయ పరిణామాలు మారుమూల గిరిజన ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను నాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి .సుభద్ర వైయస్ఆర్సీపీ సీనియర్ నేత జల్లిపల్లి. మూర్తి తెలిపారు.

# పోయిన బంగారం దొరికింది.!

### ఆటో డ్రైవర్ నిజాయితీ కి అభినందనలు..

### బాధితులకు బంగారం వస్తువులు అప్పజెప్పిన సీఐ "కేకే స్వామి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నేటి సమాజంలో నిజాయితీగా నిలబడేవారు కొంతమంది ఉంటారు.. అటువంటిది ఒక ఆటో డ్రైవర్ ఆ.. నిజాయితీ పరులు జాబితాలో ఆటోలో విడిచిపెట్టిన బంగారాన్ని పోలీసులకు అప్పచెప్పి తన నిజాయితీని నిరూపించుకున్నాడు. అది మండలంలోని నక్కపల్లి లో చోటుచేసుకుంది.! వివరాల లోకి వెళితే నక్కపల్లి టీచర్స్ కాలనీకి చెందిన హెటిరో ఉద్యోగి బిక్కవోలు వెంకటకృష్ణ, శిరీష దంపతులు రెండు రోజుల క్రితం విజయవాడ వెళ్లి తిరిగి సోమవారం నక్కపల్లి కి బస్సులో చేరుకున్నారు. నక్కపల్లి బస్టాండ్ లో దిగిన వీరు అధికంగా లగేజ్ ఉందని భావించి కాకినాడ జిల్లా, తుని సురవరం చెందిన గెద్దమూరి అంజి అనే ఆటో డ్రైవర్ ఆటోలో ఇంటికి తీసుకు వెళ్లేందుకు మాట్లాడుకున్నారు. ఆ.. ప్రకారం లగేజ్ ని ఇంటికి తీసుకెళ్లి దించేశాడు. అక్కడి నుంచి ఆటో డ్రైవర్ అంజి వెళ్లిపోయాడు. ఇంట్లో సామాన్లు సర్దుకుంటున్న సమయంలో శిరీష గమనించి బట్టల మధ్యలో ఉన్న ఎనిమిది తులాల బంగారం బ్యాగ్ కనిపించకపోవడంతో లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు సీఐ కే. కుమార స్వామి కేసు నమోదు చేసి హుటా హుటిన దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతుండగా ఆటోను గమనించిన ఆటో డ్రైవర్ మరిచిపోయిన బ్యాగును నక్కపల్లి పోలీస్ స్టేషన్ కు అప్పచెప్పాడు. ఆటో డ్రైవర్ నిజాయితీని గమనించిన సీఐ కుమారస్వామి ఆయనను అభినందిస్తూ బాధితులను స్టేషన్ రప్పించి పోయిన వస్తువులను అప్పజెప్పారు. ఆటో డ్రైవర్ అంజి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సీఐ కుమార స్వామి సత్కరించారు. పోయిన వెంటనే స్పందించిన నక్కపల్లి సిఐ కే. కుమార స్వామి ఇతర సిబ్బందిని బాధితులు అభినందించారు. కానిస్టేబుల్ మహేష్ ఉన్నారు.

# అంతరించిపోతున్న పిచ్చుకల సంరక్షణే లక్ష్యంగా..

### ప్రత్యేకంగా పిచ్చుక గూళ్ళు ఏర్పాటు చేసిన టీచర్ శ్రీనుబాబు

అరకులోయ, మార్చి 19, ప్రభాతవార్త :-

అరకులోయ మండలంలోని శ్రీనుబాబు అనే ఉపాధ్యాయుడు పిచ్చుకల సంరక్షణకు నడుం బిగించారు. అరకులోయ రవ్వలగూడ దండకారణ్య డిగ్రీ కళాశాల వ్యవస్థాపకుడు, మాస్టారు శ్రీనుబాబు అటు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు ఇటు అంతరిస్తున్న పిచ్చుకు ల సంరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా పిచ్చుకలను రక్షించేందుకు కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా బుట్టలతో కూడిన ధాన్యపు కుచ్చులను ఏర్పాటు చేశారు. దీంతో జాడలేని పిచ్చుకలు ఒక్కొక్కటిగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు





చేసిన దాన్యపు కుచ్చుల వద్దకు చేరుకుంటున్నాయి. ప్రస్తుతం పిచ్చుకల సందడితో కళాశాల ప్రాంగణం కళకళలాడుతుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీనుబాబు మాట్లాడుతూ పిల్లలకు విద్యను అందించడంతోపాటు , పిచ్చుకల సంరక్షణ బాధ్యత తీసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఒకప్పుడు పంట చెలల్లో, పల్లె ముంగిళ్ళల్లో, ఇళ్లల ప్రాంగణం లో ధాన్యపు రాశు లలో పిచ్చికలు కిల కిల మంటూ సందడి చేసావన్నారు. అయితే ప్రస్తుతం పిచ్చికుల సందడి కనిపించడం లేదని, పిచ్చుకలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పిచ్చి కల సంరక్షణకు తన వంతు బాధ్యతగా కళాశాల ప్రాంగణం లో పిచ్చికుల కోసం బట్టలతో తయారుచేసిన గుళ్ళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పిచ్చికుల సంరక్షణ కోసం బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా అంతరించిపోతున్న పిచ్చుకలను సంరక్షిస్తున్న శ్రీను మాస్టారు ను స్థానికులు అభినందిస్తున్నారు.

## ప్రతీ ఇంటా ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయించాలి.. ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాత వార్త



ప్రతీ ఇంటా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయించడం వల్ల భూగర్భ జలాలు పెంపుకు దోహదపడుతుందని రాజవొమ్మంగి యం. పి. పి. గోము వెంకటలక్ష్మి ఉపాధిహామీ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. బుధవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో వారాంతపు పనుల ప్రగతిపై సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎండలు తీవ్రత దృష్ట్యా ఉదయం 11 గంటలు లోపు ఉపాధి పనులు ముగిసేలా చూడాలని అన్నారు. ఎ. పి. ఓ రెడ్డిబాబు మాట్లాడుతూ పారం ఫంట్స్ లక్ష్యం పూర్తి కావాలన్నారు. ఉపాధి పనులు వద్ద వేసిన చలువ పందిళ్ల లో ఎండవేడిమికి ఉపశమనం పొందేలా చూడాలన్నారు. వడదెబ్బకు ఎవరూ గురికాకుండా ప్రతీ ఒక్కరూ త్రాగునీరు వెంట తెచ్చుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. దినసరి వేతనం పని సరిపోకపోతే సాయంత్రం మరలా పని చేసుకోవచ్చునని అన్నారు. వేతనదారులు సంఖ్యను పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో యం. పి. పి గోము వెంకటలక్ష్మి, ఎ. పి. ఓ రెడ్డిబాబు, ఇ. సి. రాజబాబు, టి. ఎ లు రామశ్రీను, దుర్గా శ్రీను, బి. ఎఫ్.టి.లు, రామలక్ష్మి, వీరలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## కాఫీ పార్చుమెంట్ ద్వారా రైతులకు అత్యధిక లబ్ది

### 425 మంది కాఫీ రైతులకు రూ.ఐదు కోట్లు ఋణం జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్'



పాడేరు,మార్చ్19, ప్రభాతవార్త:

మహిళా కాఫీ రైతులందరూ కాఫీ పండ్లను పల్పింగ్ చేసి పార్చుమెంట్ అమ్మడం ద్వారా అత్యధిక లబ్ది పొందాలని, వారంతా లాక్ పతి దీదీలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక మినుములూరులో కాఫీ రైతులతో డి ఆర్ డి ఎ, కాఫీ బోర్డ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు అవసరమైన శిక్షణలను డిఆర్ డిఎ అందించాలని, కాఫీ గింజలు ఆరబెట్టడం, పార్చుమెంట్ తదితర అంశాలపై కాఫీ బోర్డ్ వారు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా మట్టి నేలపై, పేడతో అలికిన నేలపై గింజలను ఆరబెట్టడం ద్వారా కాఫీ నాణ్యత తగ్గడమే కాకుండా ధర కూడా తక్కువకు వస్తుందని, డ్రైయింగ్ యార్డ్ లో ఆరబెట్టడం వల్ల నాణ్యత బాగుండడమే కాకుండా అధిక రేటు వస్తుందని కలెక్టర్ వివరించారు. అంటే కాకుండా పల్పింగ్ యూనిట్లు వినియోగించి పార్చుమెంట్ చేయడం ద్వారా మరింత లబ్ది చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా పాడేరు డివిజన్ కొయ్యూరు మినహా మిగిలిన పది మండలాలకు చెందినా 425 మంది మహిళా కాఫీ రైతులకు డ్రైయింగ్ యూనిట్, పల్పర్, 30 అడుగుల నిచ్చెన, టార్పాలిన్ కొనుగోలుకు రూ. 4,99,37,500లు యూనియన్ బ్యాంక్ ద్వారా మంజూరు చేసిన రుణ0 చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందులో కాఫీ బోర్డ్ నుండి 50 శాతం సబ్సిడీ ఉంటుందని, అదేవిధంగా పిఎం ఎఫ్ ఎం ఎఫ్ పి (ప్రధానమంత్రి ఫార్మర్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్) ద్వారా 35 శాతం మొత్తం 85 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా కాఫీ రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం వందలలో ఉన్న సంఖ్య తదుపరి ఏడాదినాటికి వేల సంఖ్యకు చేరుకోవాలని, మహిళలందరూ లాక్ పతి దీదీలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ, కాఫీ బోర్డ్ డిడి మురళీకృష్ణ, ఎడి రమేష్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరేష్, డిఆర్డిఎ పిడి వి. మురళి,కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమామహేశ్వరరావు, పిఎంఎఫ్ఎంఎఫ్ పి ప్రతినిధి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్, ఎంపిటి సి, తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి పథకం పడిపోయేలా..

## శుభ్రం చేయాలంటే భయం.. భయం

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాత వార్త



వంచంగి పంచాయితీ జి. కొత్తపల్లి గ్రామంలో అరేళ్లు క్రితం నాబార్డు నిధులుతో నిర్మించిన త్రాగునీటి పథకం పడిపోయేలా ఉందని సర్పంచ్ కొర్రాబు పద్మావతి, ఉపసర్పంచ్ యాట్ల వెంకటలక్ష్మి అన్నారు. 10 వేల లీటర్లు త్రాగునీరు నిల్వ చేయగల ఈ పథకంలో కనీసం నీరు నిల్వ ఉండకుండా కారిపోతుందని వెల్లడించారు. త్రాగునీటి పథకం శుభ్రం చేయాలంటే ఊగుతుందని అన్నారు. పథకం శుభ్రం చేయకపోతే నాచు పేరుకుపోయి కలుషిత నీటిని త్రాగి మాప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందన్నారు. రాబోయే వేసవిలో నీటికి ఇబ్బంది పడే అవకాశం రాకుండా సురక్షతమైన త్రాగునీరు అందేలా చూడాలని సర్పంచ్ పద్మావతి, ఉపసర్పంచ్ యాట్ల వెంకటలక్ష్మి అధికారులను కోరుతున్నారు. ఇదే కాకుండా వంచంగి గ్రామంలో చర్చి, దుర్గాదేవి ఆలయాలు వద్ద ఉన్న త్రాగునీటి చేతి పంపులు భూగర్భజలాలు అడుగంటడంతో ప్రసింగ్ చేయించాలని, బలిజిపాడు గ్రామంలో ఒక చేతిపంపుకు గొట్టాలు ఏర్పాటు చేయాల్సి ఉందని సర్పంచ్ పద్మావతి, ఉపసర్పంచ్ వెంకటలక్ష్మిలు అన్నారు. ఈవిషయాలపై పంచాయితీ కార్యదర్శి సుమ్మర్ల రాంబాబును ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా, త్రాగునీటి పథకానికి మైనర్ రిపేర్లు ఉన్నాయని అన్నారు. చేతిపంపులు సమస్యను ఇప్పటికే ఎంపిడిఓ వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు.

# గంజాయి నిర్మూలనకు కృషి చేయండి

### గంజాయి రైతులకు అవగాహన కల్పించండి

### డిఎడిక్షన్ కేంద్రాలు సమర్ధవంతంగా పని చేయాలి

### గంజాయి ఫిర్యాదులకు ఈగిల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:



పాడేరు,మార్చ్19, ప్రభాతవార్త:



జిల్లాలో గంజాయి నిర్మూలనకు సంబంధిత శాఖలన్నీ కలసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగిన ఎన్కార్డ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా డ్రోన్ల సహాయంతో గత 20 సంవత్సరాల డాటా ఆధారంగా సుమారు 82 ఎకరాలలో గంజా సాగును గుర్తించడం జరిగిందని ఆయా రైతులను గుర్తించి వారికి గంజాయి వల్ల కలుగు నష్టాలు, దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. వారికి ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డిఆర్డిఎ ఆధ్వర్యంలో ఎస్ హెచ్ జిల ద్వారా అవగాహన కల్పించాలని, వారికి అవసరమైన శిక్షణలు అందజేసి ఉపాధి కల్పించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా డిఎడిక్షన్ కేంద్రాలు పకడ్బందీగా పని చేసే విధంగా తీర్చిదిద్దాలన్నారు. మత్తుకు బానిసలైన వారిని గుర్తించి వారిని ఆ వ్యసనం నుండి బయటకు తీసుకు రావటానికి కృషి చేయాలని ఆదేశించారు. జూన్, జూలై నెలలలో గంజాయి సాగుకు అనుకూల0గా ఉంటుందని, ఇప్పటి నుండే ఆ దిశగా చర్యలు తీసుకుని ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్ళించాలని కలెక్టర్ సూచించారు. గంజాయి వినియోగిస్తున్న విద్యార్థుల డాటా సిద్ధం చేయాలన్నారు. కళాశాలలు, పాఠశాలలకు వంద గజాల చుట్టుపక్కల ఉన్న షాపులపై నిరంతర నిఘా పెట్టి గంజాయి అమ్మకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి కేసులలో పట్టుబడినవారి బ్యాంకు ఖాతాలు స్తంబింప చేయాలని, వారితో స0బంధం ఉన్న వారి ఖాతాలపై కూడా నిఘా ఉంచాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ మాట్లాడుతూ, ఈ ఏడాది వంద రోజులు కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ విధానం ద్వారా గంజాయి సాగవుతున్న ప్రాంతాలు, పండిస్తున్న రైతుల వివరాలు సులభంగా గుర్తుపట్టడం జరుగుతుందని తెలిపారు. పెదబయలు మండలం నుండి రవాణా జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందని, ఆయా గ్రామాలలో గ్రామ సభలు పెట్టుకుని గ్రామ ప్రజలు వారి గ్రామాల మీదుగా గంజాయి రవాణాను నివారించాలని సూచించారు. అందుకు కమ్యూనిటీ ఆపరేటెడ్ పోస్ట్ (చెక్ పోస్ట్) ఏర్పాటు చేయాలన్నారు. ఆయా గ్రామాల నుండి గంజాయి రవాణా చేయనివ్వం అనే భరోశా గ్రామ ప్రజలు తీర్మానిన్చాలన్నారు. గంజాయి రైతులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. గంజాయి ఫిర్యాదులకు ఈగిల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గంజాయికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులనైనా ఈగిల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు ఫోన్ చేసి చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. గంజాయి సాగు, గంజాయి వినియోగం, గంజాయి రవాణా, గంజాయి ప్రమాదాలు, గంజాయి దొరికే ప్రాంతాలు, గంజాయి డిఎడిక్షన్, తదితర అంశాలకు సంబంధించి ఈ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, ఈ నంబర్ ను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి అమిత్ బర్ధర్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ఎస్పిఎస్ నంద్, రమేష్ కుమార్ రావు, అప్పారావు, శ్రీనివాస రావు, జిల్లా విద్య అధికారి పి. బ్రహ్మాజీరావు, జిల్లా వైద్య అధికారి డా. జమాల్ బాష, డిసిహెచ్ఎస్ డా. కె. లక్ష్మి, , స్త్రీ శిశు సంక్షేమ అధికారి ఎన్. సూర్య లక్ష్మి, ఎల్ డి ఎం మోతు నాయుడు, అటవీ, అబ్కారీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలను ఉల్లంఘించిన 39వాహనాలు స్వాధీనం



మాధవధార, మార్చి 19, ప్రభాతవార్త

రహదారి భద్రత నిబందనలకు విరుద్ధంగా వాహనాన్ని నడిపితే కేసు నమోదు చేసి సంబంధిత డ్రైవర్ యొక్క డ్రైవింగ్ లైసెన్సును 3 నెలలు సస్పెండ్ చేయడం జరుగుతుందని ఇంచార్జ్ ఉప రవాణా కమీషనర్ ఆర్‌సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి,వెనక కూర్చున్న ప్రయాణీకుడు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు హెల్మెట్ పెట్టుకోకుండా పట్టుబడితే మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేస్తామన్నారు. లైసెన్స్ పట్టుబడిన తర్వాత వాహనం నడుపుతూ దొరికితే వాహనాన్ని స్వాధీనం చేస్తామన్నారు.వీటిలో భాగంగా మార్చి 14 నుంచి 18వ తేదీ వరకు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన 39 వాహనాలను రవాణాశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు.వాహనదారులు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఇంచార్జ్ ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ తెలియజేసారు.

## సీతం కళాశాలలో ముగిసిన సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ




మాధవధార, మార్చి 19, ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎంప్లాయబిలిటి సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ ముగిసింది.నాంది ఫౌండేషన్, మహీంద్రా ప్రైడ్ సంయుక్తంగా కళాశాల చివరి సంవత్సరం విద్యార్ధినిలకు శిక్షణ నిర్వ హించారు. కార్యక్రమానికి శిక్షకులు గౌతమ్ శంకర్, హరి కుమార్ పాల్గొని విద్యార్థులకు పలు విష యాలపై శిక్షణ అందించారు.నీడ్ అనాలసిస్, సెల్ఫ్ అవేర్నెస్, ప్రీ అసెస్మెంట్, గోల్ సెట్టింగ్,టైం మానే జ్మెంట్, గ్రీటింగ్స్, బాడీ లాంగ్వేజ్, రెస్యూమ్ ప్రేపరషన్, గ్రూప్ డిస్కషన్, వర్కప్లేస్ ఎత్తిక్స్, పార్టిసిపేషన్ ఇన్ మీటింగ్స్, క్రిటికల్ థింకింగ్ విషయాలమీద అవగాహన కల్పించారు.సీతం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినిలు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. కార్యక్రమాన్ని ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ



జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త

ఎ.ఎన్. బీచ్ హాస్పిటల్ అధినేత, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డా.జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్, దక్షిణ నియోజకవర్గం 39వ వార్డులో ప్రతి సంవత్సరం రంజాన్ సంధర్భంగా వివేకానంద సంస్థ మహిళా సభ్యులకు, పేద మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నారు. ఈ సంధర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కూడా రంజాన్ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని, పలు సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్ సంస్థ అధ్యక్షులు అప్పారావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## నేడు శోభన్ బాబు చిత్ర గీతాలు

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త



అందాల నటుడు శోభన్ బాబు 17వ వర్ధంతి సందర్భంగా ఈనెల 20న సాయంత్రం 5గంటలకు అక్కయ్యపాలెం స్వరాలయ స్టూడియోలో శోభన్ బాబు నటించిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. నగరానికి చెందిన గాయనీ గాయకులు ఆలపిస్తున్న ఈ కార్యక్రమానికి లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ చైర్మన్ వెలగపూడి ఉమా మహేశ్వరరావు, సినీ నటుడు ప్రసన్న కుమార్ హాజరవుతారని చెప్పారు. కళాకారులు సంగీతాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## అర్చక సంఘం టోర్నీ విజేత సంతోష్ గాయత్రీ జట్టు

ఆరిలోవ, మార్చి 19, ప్రభాతవార్త

బాలభాను అర్చక పురోహిత సంఘం క్రికెట్ టోర్నీ విజేతగా సంతోష్ గాయత్రీ జట్టు నిలిచింది. బుధవారం కైలాసగిరి పోలీస్ రిజర్వ్ మైదానంలో నిర్వహించిన ఫైనల్‌లో సురేష్ గాయత్రి జట్టుపై సంతోష్ గాయత్రి విజయం సాధించింది. నిర్ణీత 10 ఓవర్లలో సురేష్ గాయత్రి, సంతోష్ గాయత్రీ జట్లు 68 పరుగులు చేశాయి. దీంతో సూపర్ ఓవర్ నిర్వహించారు. సురేష్ గాయత్రి నాలుగు పరుగులు చేయగా.. సంతోష్ గాయత్రి జట్టు 5 పరుగులు చేసి విజేతగా నిలిచింది. నగరంలో తొలిసారిగా అర్చక పురోహితులను జట్లుగా విభజించి ఈ టోర్నమెంట్ నిర్వహించారు. మంగళవారం ప్రారంభ మ్యాచ్ ను సాంప్రదాయ దుస్తులతో క్రీడాకారులు ఆడారు. నిత్యం అనేక ఒత్తిడిలను ఎదుర్కొంటున్న అర్చక పురోహితుల మానసిక ఉల్లాసానికి ఈ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతోందని సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోష్యుల కామేశ్వర శర్మ, మావుడూరు కిషోర్ కుమార్ శర్మ తెలిపారు.



## 15వ జాతీయ బాడీ లిఫ్టింగ్ పోటీలకు ఆంధ్ర జట్టు ఎంపికలు

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త

విశాఖ నగరంలో రామాటాకీస్ ఎదురుగా గల వాయుపుత్ర హెల్త్ క్లబ్‌లో ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఆంధ్ర బాడీ లిఫ్టింగ్ జట్టును ఎంపిక చేయనున్నామని ఆంధ్ర రాష్ట్ర బాడీ లిఫ్టింగ్ సంఘం ప్రెసిడెంట్ ఎస్ఎస్ శివశంకర్ తెలియజేశారు. సీనియర్స్ విభాగంలో 55 కేజీ, 60 కేజీలు, 65 కేజీలు, 70 కేజీలు, 75 కేజీలు, 80 కేజీలు, 85 కేజీలు 90 కేజీలు వెయిట్ కేటగిరీలో ఎంపికలు ఉండును. మాస్టర్స్ విభాగంలో 40 సంవత్సరాలు పైబడి, 45 సంవత్సరాల, 50 సంవత్సరాలు, 55 సంవత్సరాలు, 60 సంవత్సరాలు పైబడిన కేటగిరిలో అలాగే దివ్యాంగులకు 65 కేజీల లోపల, 65 కేజీలు పైనా రెండు గ్రూపుల్లో సెలక్షన్లు ఉంటాయి. ఎంపికైన క్రీడాకారులు ఆంధ్ర రాష్ట్రం తరపున ఏప్రిల్ 26 27 తేదీల్లో పంజాబ్ రాష్ట్రం జలంధర్ నగరంలో జరగనున్న 15వ జాతీయ బాడీ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు మరిన్ని వివరాలకు కిలాని గణేష్ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర రాష్ట్ర బాడీ లిఫ్టింగ్ సంఘం సెల్ 8885203519 నెంబర్‌లో సంప్రదించాలని ఎస్ ఎస్ శివశంకర్ తెలియజేశారు.

## వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి...

### రెల్లి సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ బోసు పల్లి వెంకటేశ్వరరావు



విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ బోసు పల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం డాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ న్యాయం చేస్తుందని రెల్లి కులస్తులందరూ టిడిపికి ఓటు వేశారన్నారు. తెరపైకి ఎస్సీ వర్గీకరణ వచ్చిందని, ఇందులో తమ రెల్లి కులస్తులకు న్యాయం జరగలేదన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు గెలిస్తే న్యాయం చేస్తారని చూశామని తెలిపారు. ఈ నెల 20 నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని తమ కులస్తులు కార్యక్రమం చేపట్టనున్నారని వెల్లడించారు. ఇందులో భాగంగా అన్ని సంఘాలతో కలిపి జేఏసి ఏర్పాటు చేశామని, ఈ బాధ్యతలను నీలాపు వెంకటేశ్వరరావుకు అప్పగించడం జరిగిందన్నారు. జేఏసీ నాయకులు నీలాపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జేఏసీ ద్వారా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి రెల్లి కులస్తుల సమస్యలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాలుగు శాతం పైగా రెల్లి కులాలు ఉన్నాయని, అన్ని రంగాల్లో అట్టడుగున ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 70 ఏళ్ల క్రితం చేసిన చట్టాలు రెండే కులాలకి ప్రాధాన్యతీస్తున్నాయని తెలిపారు. విద్యా, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగంలో రెల్లీలు వెనుకబడి ఉన్నారన్నారు. వర్గీకరణలో న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రెల్లి సంక్షేమ సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఆక్రమణల చెర నుంచి స్మశాన వాటికను రక్షించండి...



గాజువాక,మార్చి19,ప్రభాతవార్త

జీవీఎంసీ 71వ వార్డు పరిధి ఎపి ఐ ఐ సి ఆటోనగర్ లో ఉన్న స్మశానవాటిక ఆక్రమణకు గురిఅవుతుంది అని దానిని పరిరక్షణ చేయాలని మాజీ జీవీఎంసీ కౌన్సిలర్ పప్పు రాజారావు జీవీఎంసీ అధికారులకు, ఏపీ ఐ ఐ సి ఐలా కమిటీకి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్బంగా పప్పు రాజారావు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిలర్ గా తాను అధికారంలోఉన్నప్పుడు ఏపీ ఐ ఐ సి వారి 10లక్షల ఆర్థికసహాయంతో కాంపౌండ్ వాల్ నిర్మించామని, అలాగే ఆనాటి మున్సిపల్ నిధులతో ఒక వెయిటింగ్ హాల్, రెండు బోర్ వెల్స్, మొక్కలు నాటే కార్యక్రమం జరిగిందని తెలిపారు. సుమారు ఎకరంనర స్థలము వున్న ఈ స్మశానం ప్రజల అవసరాల నిమిత్తం స్మశానవాటికలో సౌకర్యాలకోసం రెండు బర్నింగ్ షెడ్స్, బోర్ వెల్స్ ద్వారా పైప్లైన్ నిర్మాణం, స్మశానవాటికలో నడవడానికి వీలుగా సిమెంట్ రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాల కోసం జీవీఎంసీ అధికారులకు అనేకసార్లు విన్నవించినప్పటికి అరకొరగా కొన్ని కార్యక్రమాలు ప్రారంభించి మధ్యలో వదిలేయడానికి కారణాలు తెలియడం లేదన్నారు. స్మశానవాటిక నుండి సుమారు 2కిలో మీటర్లు రోడ్డుని త్వరితగతిన అభివృధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఆటోనగర్ కార్మికులు గాని, 71వ వార్డు పరిధి విశ్వేశ్వరాయ నగర్, హైవే అవతల ఉన్న గ్రామాలు శ్రీరామ్ నగర్, శ్రీనగర్ కొండ భాగం, ఉప్పర కాలనీ, గురునాధరావ్ కాలనీ, రెల్లి కాలనీ, మన్నట్యాంక్ ఏరియా వరకు ఉన్న ప్రజలకు అవసరమైన ఈ ప్రాంతమంతా ఐలా, జీవీఎంసీ వారు తక్షణం అభివృధి చేయాలని డిమాండ్ చేసారు. అలాగే గాయత్రి పెట్రోల్ బంక్ నుండి రైల్వే క్వార్టర్స్ గేట్ వరకు జీవీఎంసీ నిధులతో రోడ్డు ఇరు ప్రక్కల సీసీ డ్రెయిన్స్ నిర్మాణం చేయవలసిన అవసరం ఉందన్నారు. అపార్ట్మెంట్స్ నుంచి వచ్చే మురుగునీరు పోయే కాలువలు లేక అపార్ట్మెంట్స్ చుట్టూపక్కల మురుగునీరు చేరి అసౌకర్యంగా ఉంటుందని దీంతో పందులు సంచరిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని స్థానిక సంగాల నాయకులు, మహిళా సంఘాలు, యువత కోరుతున్నారన్నారు. స్మశానవాటికలో అనేకసార్లు శ్రమదానం కార్యక్రమాలు చేసి కొంత డబ్బు వెచ్చించి జేసీబీలతో ప్రాంగణం లెవెల్ చేయించి రోజువారీ కూలీలతో శుభ్రము చేయించిన, గత ప్రభుత్వంలో పట్టించుకోకపోవడం వలన అసౌకర్యంగా ఉన్నది. ఇప్పటికైనా అధికారులు, ఐలా వారు చర్యలు తీసుకోవాలని కోరారు.

## శిధిలావస్థలో తెలుగు మహిళా సామూహిక మరుగుదొడ్లు

గాజువాక,మార్చి 19,ప్రభాతవార్త:




జివియమ్ సి69వ వార్డులో శిధిలావస్థకు చేరుకున్న "తెలుగు మహిళా సామూహిక మరుగుదొడ్లు" తక్షణమే పునర్ నిర్మించి తుంగ్లాం గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి జీవీఎంసీ అధికారులను కోరుతూ గురువారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను గాజువాక మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన సమయంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో భాగంగా 1997లో ఆనాటి రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ రాజ్యసభ నిధులు 1.50 లక్షలతో "తెలుగు మహిళా సామూహిక మరుగు దొడ్లుకు" శంఖస్థాపన చేసారని, 1998లో నూతనంగా నిర్మించిన "తెలుగు మహిళా సామూహిక మరుగుదొడ్లు" కు ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. అప్పటినుంచి ఆ మరుగుదొడ్లును తుంగలాం ప్రాంత ప్రజలు ఉపయోగించుకుంటున్నారని, కాలక్రమేణ పూర్తిగా శిథిలమై కూలిపోయే స్థితిలో ఉండడం వలన ప్రజలు ప్రాణ భయంతో గత 2 ఏళ్లుగా వాడడం లేదని అన్నారు. మరుగుదొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై అనేక మార్లు జివిఎంసి అధికారుల దృష్టికి వ్రాత పూర్వకంగా తెలియజేసిన పట్టించుకోలేదని వాపోయారు. జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామం 4 ప్రక్కల ప్రభుత్వం పరిశ్రమల కోసం భూములు అన్నియు అక్విజేషన్ చేసి గ్రామాన్ని మాత్రమే విడిచిపెట్టడం వలన తక్కువ స్థలంలో ఎక్కువమంది నివాసముంటున్నారని, తుంగలాం ప్రజలకు ఈ మరుగుదొడ్లు చాలా అత్యవసరమని అన్నారు. ఈ మరుగుదొడ్లు గత రెండు సంవత్సరములుగా ఉపయోగంలో లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ బిల్డింగ్ 1999 సంవత్సరములో ప్రారంభించడం వలన నాణ్యతను, బిల్డింగ్ సామర్ధ్యాన్ని తక్షణం నిపుణలతో పరిశీలించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా తిరిగి వినియోగంలోకి తేవాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు కాకి గోవిందరెడ్డి తెలిపారు.

## ఐపీఎల్ మ్యాచ్ ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




విశాఖపట్టణం, మార్చి 19, ప్రభాతవార్త

ఈ నెల 24, 30వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరిగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి సమన్వయం లోపం లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. క్రికెట్ క్రీడాకారులు బస, రవాణా తదితర ఏర్పాట్లపై జాగ్రత్తగా ఉండాలని, వారికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వీక్షకులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని, సాధారణ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, దీనిపై పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీలు, ఏసీపీ, ఐపీఎల్, జీవీఎంసీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సామాన్యులకు గీతంలో అత్యాధునిక దంత వైద్యం

### ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం





విశాఖపట్నం, మార్చి19,ప్రభాతవార్త

దాదాపు 25 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల విశాఖలోని గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి సామాన్యలకు అత్యాధునిక దంత వైద్యాన్ని అందించడంతో పాటు ప్రజల నోటి ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. ఏటా దాదాపు 30 వేల మందికి పైగా ప్రజలకు దంత వైద్య సేవలను అందిస్తున్న గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి పై ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం. సమాజానికి అవసరమైన నిపుణత గల దంత వైద్యులను వందల సంఖ్యలో అందించడంతో పాటు నోటి ఆరోగ్యం విషయంలో గీతం దంత కళాశాల ఆసుపత్రి అందిస్తున్న సేవలు ప్రశంసలు అందుకుంటున్నాయి. దంత వైద్యం అంటే దాదాపు 8 విభాగాల సమూహంగా వివిధ పరీక్షలను నిర్వహిస్తు ఇక్కడ వైద్య అందిస్తున్నారు. పెరియోడాంటిక్స్, ప్రోస్టోటాంటిక్స్, ఆర్థోడాంటిక్స్, కన్సర్వేటివ్‌డెంటిస్ట్రి, ఓరల్‌మరియు మాక్సిల్లోఫేషియల్ సర్జరీ వంటి పలు వైద్య విభాగాల ద్వారా నిపుణులు చికిత్సలు అందిస్తున్నారు. అధునాతన పరికరాలను ఉపయోగించి చిగుళ్ళ చికిత్స, దంతాల అమరిక, దంతాల పునర్‌నిర్మాణం, గ్రహణం మొర్రి చికిత్సలు, నోటి కేన్సర్ శస్త్ర చికిత్సలను సహితం గీతం దంత వైద్య కళాశాల విజయ వంతంగా నిర్వహించారు. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహరావు నోటి ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా చక్కటి ఆహర అలవాట్లుతో పాటు దంతాలను శుభ్రం చేసుకోవడం, ధూమపానం వంటి అలవాట్లుకు దూరంగా ఉండటం అవసరంఅన్నారు. గీతం దంత కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో సామాజిక దంత వైద్య విభాగం ద్వారా వివిధ ప్రాంతాలలో ఉచిత దంత వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నోటి కేన్సర్ సమస్యలను ఎదుర్కొంటున్న వారికి ఇటీవల శస్త్ర చికిత్సలు అందించామన్నారు. అధునాతన వైద్య పరికరాలతో దంత చికిత్సలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. దంత సంరక్షణ విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, ఫాస్ట్‌ఫుడ్‌లకు, శీతల పానియాలకు అతిగా అలవాటు పడకూడదని సూచించారు.

### 3డి స్కానింగ్, జిర్కోనియా క్రౌనింగ్

దంత పరీక్షలలో ఖచ్చితమైన సమాచారాన్ని తెలుసుకోవడానికి వీలుగా దంతాలను 3డి స్కానింగ్ చేసే కోన్‌బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫి సిస్టమ్స్(సిబిసిటి)ను గీతం దంత కళాశాలలో నిపుణులు ఉపయోగిస్తున్నారు. కోన్ ఆకారపు ఎక్సరే బీమ్ ఉపయోగించి దంతాల సమాచారాన్ని అధునాతన పద్దతిలో ఈ పరికరం ద్వారా పరిశీలించి చికిత్స అందిస్తున్నారు. అలాగే దంతాలను సహజ సిద్దంగా తయారు చేసి అందించదానకి జిర్కోనియా క్రౌనింగ్ విధానంలో క్యాడ్, కామ్ మిల్లింగ్ మిషన్ తొలిసారిగా ఉపయోగిస్తున్నట్లు గీతం దంత కళాశాల ఆసుపత్రి పర్యవేక్షక అధికారి డాక్టర్ నాగజ ప్రియ తెలిపారు.

## వేములవలస మార్కెట్ వేలంపాట రూ.1.39 కోట్లకు ఖరారు



ఆనందపురం, మార్చి 19, ప్రభాతవార్త

మండలంలోని వేములవలసలో ఉన్న మహాత్మా గాంధీ మార్కెట్లో రోజువారీ అశీలు వసూలు కోసం నిర్వహించిన వేలంపాట రూ.1.39 కోట్లకు ఖరారైంది. జిల్లా పంచాయితి అధికారి ఎంవిఏ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఇద్దరు షీల్డ్ టెండర్లు వేయగా, బహిరంగ వేలంలో ముగ్గురు పాల్గొన్నారు. పాటలో పాల్గొన్న పతివాడ పుష్పలత అందరికంటే అధికంగా రూ.1.39 కోట్లకు పాట పాడగా ఆమెకే అధికారులు పాటను ఖరారు చేసారు. ఈవోపిఆర్డి బి.సత్యనారాయణ, సర్పంచ్ లంక కొండమ్మ, ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, కార్యదర్శి రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

## ఇంటింటి కుళాయిలు పరిశీలన

ఆనందపురం, మార్చి 19, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని వెల్లంకి-2 గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులు తో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలను బుధవారం భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కుటుంబాలకు కుళాయిలు ద్వారా స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని అందించడమే జలజీవన్ మిషన్ పథకం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. 80 శాతం గ్రామీణ కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగు నీరు అందేలా రూ.2800 కోట్లను బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించారని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు డి.పి.జే.ఎస్.వి.రత్నం,ఇంటి సత్తి రాజు,పిల్లా సూర్యనారాయణ మల్లారపు కృష్ణ, స్థానిక బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## హిజ్రాను హత్య చేసిన దోషికి ఉరి శిక్ష వేయాలి

### శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ



అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా బయ్యవరం అండర్ బ్రిడ్జి వద్ద హిజ్రా శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా చేసి హత్య చేయడం ప్రజల్లో తీవ్ర కలకల రేపేందని ఇటువంటి హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, హత్య చేసిన సైకోను కఠినంగా సెక్షన్లను పెట్టి ఉరిశిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ శాసన మండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పోలీస్ అధికారులను కోరారు. అనకాపల్లి పట్టణం 80 డివిజన్ లో బోయ వీధికి చెందిన హిజ్రాను చంపిన విషయం తెలుసుకొని ఈరోజు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీతో ఫోన్లో మాట్లాడి కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐ ఎస్సైలతో జరిగిన దారుణ మైన విషయాన్ని తెలుసుకొని హంతకుడును కఠినంగా శిక్ష పడాలని, మరో సంఘటన జరగకుండా ఉండాలంటే ఇటువంటి వాళ్లకు ఉరిశిక్ష సరియైనదని, అప్పుడే హత్య చేయడానికి భయపడతారని, టెక్నాలజీ పెరిగిపోవడంతో యూ ట్యూబ్, సినిమాలు, నేర ప్రవృత్తి కలిగిన విషయాలు తెలుసుకుని, మీడియాలో జరిగిన సంఘటనలు కూడా పరిగణలోకి తీసుకొని హత్యలు చేయడానికి భయపడడం లేదని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే, పోలీసులు పర్యవేక్షణ రాత్రి సమయంలో నాగులపల్లి జంక్షన్ నుండి విశాఖపట్నం జంక్షన్ వరకు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని చర్చ జరుగుతుందని దీనిపైన నిఘా పెంచాలని అక్రమ సంబంధాల వల్ల ఇటువంటి చర్యలకు ఎక్కువగా పాల్పడుతున్నారని దోషులకు సరైన శిక్ష పడినప్పుడే ఇటువంటి సంఘటన జరగకుండా ఉండే అవకాశం ఉందని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి సంఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ నుండి ఎస్పీతో మాట్లాడి దోషులకు కఠినంగా శిక్ష పడాలని జరిగిన విషయంపై విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారని నాగ జగదీష్ తెలిపారు. చనిపోయిన హిజ్రా కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని జరిగిన సంఘటన రాష్ట్ర పార్టీకి తెలియజేస్తామని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ బీసీ నాయకులు కాండ్రేగుల రవీంద్ర పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు..

### ఉపయోగించుకోండి : ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు చెప్పారు. ఈ మేరకు బుధవారం మండలంలోని దోసల పాడు వేంపాడు పెద్ద తీనార్ల గ్రామా ల్లో నిర్వహి స్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంపులను



ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 25 నుంచి 28వ తేదీ వరకు రెండు దఫాలుగా ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపలు నడుస్తాయని, ఇంతవరకు ఆధార్ నమోదు కాని వారు మిగతా సాంకేతికమైన లోపాలు ఉన్న ఆధార వివరాలు ఆధారంగా ఈ క్యాంపులను ఉపయోగిం చుకోవచ్చని తెలిపారు. ముందుగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మండలంలోని గుల్లిపాడు, దోసలపాడు, జి. జగన్నాధపురం, గుడిచర్ల గ్రామాల్లో ఉన్న చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. అక్కడ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి నిర్వహణ విషయంపై పలు సూచనలు చేశారు. తడి పొడి చెత్త వేరు చేసే విషయంలో గ్రామస్తులకు అవగాహన కల్పించి సంపద కేంద్రంలో తయా రైన ఎరువులను ఏ విధంగా ఉపయోగించవచ్చు అనేది తెలియచేయాలని ఆదేశించారు. ఆయనతోపాటు నక్కపల్లి కార్యదర్శి మూర్తి ,కార్యదర్శి పివిపి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ఎండిఓ దెందుకూరి సుడిగాలి పర్యటన.!



నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఎండిఓ దెందు కూరు సీతారామరాజు బుధవారం ఉదయం నుంచి సుడిగాలి పర్యటన చేపట్టారు. గ్రామాల్లో జరుగుతున్న ఆర్థిక గణాంక సర్వేతో పాటు సచివాలయాలు నిర్వహణ, ఆధార్ క్యాంపుల ఏర్పాటు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులు పూర్తిస్థాయిలో పరిశీలిం చారు. మండలంలోని చందనాడ, ఎన్.నరసా పురం, ఉపమాక గ్రామాల్లో ప్రధానంగా జరుగుతున్న ఇంటింటా ఆర్థిక గణాంక సర్వేను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. అనం తరం ఉపమాక సచివాలయాన్ని పరిశీలించిన ఆయన అక్కడ కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్ ఆధ్వర్యంలో రికా ర్డుల నిర్వహణ జరుగుతున్న పనులు విషయా లను పరిశీలించి అభినందించారు.





కార్యదర్శి సర్వే జరుగుతున్న వివరాలను ఆయనకు తెలియజేశారు. కార్యదర్శి రాజ శేఖర్ ఎన్.నరసాపురం పంచాయతీ పరిధిలో సచివాలయంలో జరుగు తున్న ఉపాధి హామీ పనుల వివరాలను తెలియజేశారు. సచివాల యంలో ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న ఏకమైన సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఆధార్ క్యాంపులను ఉపయోగించు కోవాలని వారికి తెలియచేయాలని, బిసి కార్పొరేషన్‌కి సంబంధించిన యూనిట్ల వివరాలు ఎప్పటికప్పుడు వివరించాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆదేశించారు.

## గిరిజన గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి -సిపిఎం





వి.మాడుగుల, మార్చి 19, ప్రభాతవార్త

మండలంలోని జాలంపల్లి పంచాయతీ శివారు సిరిపురం గిరిజన గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాడుగుల మండల కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం కే.భవాని పాల్గొని మాట్లాడారు. సిరిపురం గిరిజన గ్రామానికి మంచి నీటి కష్టాలు తప్పడం లేదని ఇది వరకు ఇంటింటి కొళాయి మంజూరు చేశారని గ్రామంలో రిగ్గుతో రంధ్రం కోయగా నీరు పడిందని కొళాయిలు ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంక్ కట్టించి నీరు అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారని ఇప్పటివరకు ఇంటింటి కొళాయిలు మా గ్రామానికి ఏర్పాటు చేయలేదని మంచి నీరు మోటార్ కూడా వేయలేదని ఇంటింటి కొలాయి లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని గ్రామస్తుల్ను తెలుపుతున్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సిరిపురం గ్రామానికి మంచినీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చెదల రాద, కోర్రా.బీమెసులమ్మ, చెదల కృష్ణ, సిత్రాల సన్యసిరావు, కిల్లో కాంతమ్మ, కిల్లోసత్తిబాబు, కోర్రాసుందర్రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మసాలా దినుసులు అంటే ఇష్టం.!

### పూర్వీకుల నుంచి నడుస్తున్న ఆచారం.. కొనసాగిస్తున్న భక్తులు...



నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర కలియుగ దైవం ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వార్షిక కళ్యాణ ఉత్సవాలలో భాగంగా సుగంధ ద్రవ్యాల వ్యాపారం జోరుగా సాగుతోంది. స్వామివారి కళ్యాణ ఉత్సవాలు సందర్భం గా ఈ ఆలయం వద్ద 15 రోజుల పాటు పెద్ద ఎత్తున తీర్థం జరుగుతుంది.! ఉగాది నాటి వరకు ఈ తీర్థం కొనసాగుతూ వస్తది.! రేపు కొత్త అమావాస్య అనగా ముందు రోజు ఈ సుగంధ ద్రవ్యాల వ్యాపారం ముగుస్తుంది. తిరునాళ్లలో వివిధ రకాల వస్తువులు అమ్ముతారు. సుగంధ ద్రవ్యాలు వ్యాపారమే కాకుండా ఇంటిలోకి సంబంధించిన గృహపకరణాలు అమ్మకాలు కూడా ఇక్కడే కొనుక్కుంటారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం మేరకు ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి ఉన్న భక్తులు స్వామివారి ఆలయ ప్రాంగ ణంలో అడుగుపెట్టి ముందుగా దర్శించు కున్న అనంతరం ఏ ఏ వస్తువులు కొనుక్కో వాలనేది నిర్ణయించుకొని సిద్ధమవుతారు. కల్యాణోత్సవాల నుంచి కొత్తమాచార్య వరకు ఇక్కడ మసాలాల సుగంధ ద్రవ్యాల అమ్మకాలు జరుగుతాయి. ఉమ్మడి విశాఖ జిల్లా తో పాటు తుని, రాజమండ్రి పాడేరు, తూర్పు గోదావరి రంపచోడవరంతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేస్తారు. పసుపు, కుంకుమ, జీలకర్ర, వెల్లుల్లి, లవంగాలు, ధనియాలు,



ఖర్జూరం. తేనె తదితర సుగంద ద్రవ్యాలు ఇక్కడ అమ్మకాలు చేపడతారు. అలాగే ఆవాలు, జీలకర్ర, మెంతులు, మినపప్పు, మిరపకాయల ఒడియాలు, వంటి నిత్యవసర సరకులు హోల్ సేల్ ధర వస్తుందనడంతో ఏడాదికి సరిపోయేలా ఇక్కడ కొనుగోలు చేయడానికి జనం ఆసక్తి చూపుతారు. దీనికి తోడు ఇక్కడ దొరికే సరకులకు బయట మార్కెట్లో ఉండే ధరకు ఇక్కడ చాలా తేడా ఉంటుందని భావించిన భక్తులు ఇక్కడి నుంచి కొనుగోలు చేస్తారు. ఇదే కాకుండా ఇక్కడ స్వామివారి అనుగ్రహంతో కొనుగోలు చేసిన వస్తువులు సంవత్సరం అంతా ఏ విధంగా పాడవకుండా ఉంటాయని ఆలోచనతోనే పెద్ద ఎత్తున ఇక్కడ కు వచ్చి కొనుక్కొని వెళ్తారు. ఈ మసాలా దినుసులతో పాటు మిగతా సరుకులు వస్తువులు కూడా ఇక్కడ తక్కువ ధరకు దొరుకుతాయి. ప్రతి ఏటా సుమారు రూ. 80 లక్షల నుంచి కోటీ రూపాయం వరకు ఇక్కడ ఉపమాక తీర్థంలో విక్రయిస్తున్న సుగంధ ద్రవ్యాలు వ్యాపారం జరుగుతుంది. దాదాపు 40 ఏళ్లుగా ఇక్కడ సుగంధ ద్రవ్యాల వ్యాపారం కొన సాగుతూ వస్తుంది . స్వామి సన్నిధిలో లో లభించే పసుపు కుంకుమ ఇతర వస్తువులు కొనుగోలు శుభం కలుగుతుందని ఆలోచనతో పెద్ద ఎత్తున వస్తారు. భక్తుల నమ్మకం, ఏడాదికి ఒక సారీ ఇక్కడ వ్యాపారం చేస్తే రాణిస్తామనేది వ్యాపారస్తులు నమ్మకం ఎన్నో ఏళ్ల ఏళ్ల నుంచి ఈ విధంగా వ్యాపారం చేస్తున్నారు. ఇక్కడ కొన్న వస్తువుల వలన మంచి ఆరోగ్యం తో పాటు ఇళ్లల్లో కభకార్యాలు జరుగుతాయని భక్తుల నమ్మకం. దశాబ్దాల తరబడి వస్తున్న ఆనవాయితీగా స్థానికులు చెబుతుంటారు.

### నాణ్యత బాగుంటుంది.. భక్తులు.!

కళ్యాణ సమయంలో వస్తుంటాం. అలాగే ఇక్కడ అవసరమైన సరకులు అనుకుంటాం. స్వామి గుడి దగ్గర అమ్మే సరుకు లలో నాణ్యత బాగుంది. ఏడాదికి ఇంట్లో సరిపడే సరకులు కొనుక్కుంటామని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వామివారి సన్నిధిలో కొనుగోలు చేసిన పసుపు, కుంకుమ వలన ఇళ్లల్లో అనేకమైన శుభకార్యాలు జరుగుతాయని, కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం ఇక్కడికి వచ్చి సుగంధ ద్రవ్యాలతో పాటు ఇతర వస్తువులు కూడా కొనుక్కొని వెళ్తుంటారని, ఆ కొనుగోలు కోసం వచ్చే భక్తులు ఎంతో సంతోషంగా వస్తారని, వారి సంతోషం ..వారి నమ్మకం ..ఆచారం చూసి మాకు ఎంతో ఆనందం కలుగుతుందని ప్రముఖ వ్యాపారి కక్కిరాల శ్రీనివాసరావు" ప్రభాత వార్త" తెలిపారు.



## అగౌరపరుస్తున్న అధికారులు..

### సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తిన జడ్పిటిసి





గొలుగొండ, మార్చి 19, ప్రభాతవార్త

అధికారుల తీరు ప్రజాప్రతినిధుల ను అగౌరపరిచే విధంగా ఉందని జెడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. ఎంపీపీ గజ్జలకు మణి కుమారి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమా వేశంలో జడ్పిటిసి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికార పార్టీ అండ్ దండలు చూసుకొని ప్రజా ప్రతినిధులను అగౌరపరచడమే కాకుండా అవమానపరుస్తున్నారని అన్నారు. అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండానే కూటమినేతల చేతే శంకుస్థాపనలు చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిం చారు. ఎల్లకాలం ఒకేలా ఉండదని సమన్వయంతో పని చేస్తేనే మనుగడ ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినాటి నుండి ప్రతిపక్ష పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలకు అధికారులు విలువ లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ప్రజా సమస్యలపై చర్చించగా.. గత సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన అంశాలపై ఏ విధమైన పరిష్కారం చూపారో తెలియజేయాలని సర్పంచులు కోరారు. ఏ ఎల్ పురంలో ఎస్సీ బీసీ కాలనీ డ్రైనేజీ సమస్యపై ఎంపిటిసి రుత్తల రామకృష్ణ ప్రశ్నించారు. మురుగునీరు ప్రవాహానికి తగున మార్గం చూపు లేకపోయారని సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రైవేటు భూమి నుండి కాలువ ఏర్పాటుకు రైతు అంగీకరించకపోవడంతో పరిష్కారం కాలేదని సర్పంచ్ లోచుల సుజాత వివరించారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదని కేవలం ప్రతిపాదనలకే పరిమితం అవుతుందని సభ్యులు తమ సమస్యలను సమావేశంలో మరొకసారి వివరించారు. ప్రతి సమావేశంలో సమస్యలు చెప్పడమే తప్ప తగిన పరిష్కారం లేదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ రోజ్, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, నాగమణి, ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మాడుగుల మండల అభివృద్ధికి రూ. కోటి 20 లక్షలు నిధులు విడుదల

వి.మాడుగుల, మార్చి 19, ప్రభాతవార్త



మాడుగుల మండలం అభివృద్ధి పనుల్లో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులు విడుదలైనట్లు ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం మాడుగుల శాసన సభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి విడుదల చేసింది ప్రకటనలో మాడుగుల మండలానికి గాను ఎన్ఆర్ఈజీఎస్ విధుల నుండి రూ.కోటి 20 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ నిధులతో మాడుగుల మండలంలో మాడుగుల కేంద్రానికి సంబంధించి 13 పనులకు గాను రూపాయలు 58 లక్షలు, పొంగలి పాక గ్రామానికి సంబంధించి 14 పనులుగాను రూపాయలు 40 లక్షలు, వొమ్మలి జగన్నాధపురం గ్రామానికి సంబంధించి రూపాయలు ఇరవై రెండు లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మాడుగుల మండలం మొత్తంలో 36 పనులకు గాను రూ. కోటి 20 లక్షల మంజూరైనట్లు తెలిపారు. విడుదలైన నిధుల సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదేశించినట్లు తెలియజేశారు.

## ప్రతి రైతు గాలి కుంటి వ్యాధి టీకాలు వేయించుకోవాలి : డా.నూకేష్



రోలుగుంట, మార్చి 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ నూకేష్ మండలంలో ఉన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ గాలి కుంటి వ్యాధి టీకాలు వేయిం చుకోవాలని ప్రస్తుతం కొంతమంది పంచా యతీలో వేస్తున్నామని రోలుగుంట మండలం లోని 24 పంచాయతీలు మీద మొత్తం మీద సుమారు 11, వేల డోసెస్ వేసామని ఇంకా మిగిలిన రైతులు కూడా ఈ గాలి కుంటి వ్యాధి టీకాలు వేయించుకోవాలన్నారు. అలాగే గాలి కుంటి వ్యాధి అనేది ఒక శ్వాస సంబంధిత వ్యాధి. దీనిని ఆంగ్లంలో క్రానిక్ అబ్జెక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఒపిడి) అంటారు. ఈ వ్యాధి శ్వాసకోశాలను దెబ్బతీస్తుంది, శ్వాస తీసుకోవడం కష్టతరం చేస్తుంది.

***గాలికుంటు వ్యాధి లక్షణాలు..***

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో నొప్పి, దగ్గు, ఊపిరి తీసుకోవడంలో చికకు, శరీరంలో బలహీనత, అప్పుడప్పుడు జ్వరం, దేహంలో ఇతర అవయవాలకు సంబంధించిన లక్షణాలు కూడా కనిపిస్తాయి. గాలికుంటు వ్యాధి అనేది ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధి. ఇది శ్వాసనాళాలు, ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది.

**గాలికుంటు వ్యాధికి కారణాలు...**

పొగాకు వినియోగం, పరిశ్రమల వల్ల విడుదలయ్యే కాలుష్య వాయువులు, గృహాల్లో విడుదలయ్యే కాలుష్య వాయువులు, జెనెటిక్ కారకాలు

**గాలికుంటు వ్యాధిని నివారించడానికి..**

పొగాకు వినియోగాన్ని ఆపివేయండి, పరిశ్రమల వల్ల విడుదలయ్యే కాలుష్య వాయువులను నియంత్రిం చాలని నియంత్రించినప్పుడే ఈ వ్యాధిని అరికట్టవచ్చని రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ అధికారి డా.నూకేష్‌తో పాటు తోట సిబ్బంది శివ పాల్గొన్నారు.

## తనపై కొందరు అన్యాయంగా దాడి చేశారు..

### ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు(ఆర్టీఐ) శివనారాయణరాజు

నర్సీపట్నం,మార్చి 19,ప్రభాతవార్త



తనపై అన్యాయంగా కొందరు దాడి చేశారని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు (ఆర్టీఐ) కే.శివ నారాయణరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. అనకాపల్లిలో జరుగు తున్న అక్రమ క్వారీల విషయమై ఎంపీ సీఎం రమేష్ స్పందించాలని తాను ఓ ప్రకటన ఇచ్చానన్నారు. దీంతో ఆరుగురు వ్యక్తులు ఈరోజు కారులో వచ్చి తనపై దాడికి పాల్పడ్డారన్నారు. దాడి చేయడమే కాకుండా అటువంటి స్టేట్మెంట్లు ఇస్తే నీ అంతు చూస్తామని హెచ్చరించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా అని ప్రశ్నిం చారు. అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేష్ ఈ క్వారీలపై దృష్టి సారించాలని తాను కోరుతున్నట్లు చెప్పారు. తనపై దాడి విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని ఆయన కోరారు.

## అగ్ని బాధిత కుటుంబాల వారికి వైసిపి నాయకుల చేయుత



వి.ఆర్.పురం,మార్చి 19, ప్రభాతవార్త

మండలంలోని కుందులూరు, రామవరం పంచాయతీల పరిధిలోని అగ్ని బాధిత కుటుంబాలకు బుధవారం వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి.సత్తిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రూ.8. వేల రూపాయల నగదు,బట్టలు,బియ్యం,నిత్యావసర వస్తువులు వితరణగా అందించారు. ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాల్లో, కుదులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కారంగూడెం గ్రామంలో పండా.నాగయ్య,కారం.బుచ్చయ్యల ఇద్దరి ఇళ్ళు, రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రామవరంపాడు గ్రామంలో సొలా.నరసింహారావు ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ రెండు ప్రమాదాల్లో బాధితులకు కట్టు బట్టలు మినహా ఏమి మిగలలేదు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు ఆయా గ్రామాలకు వెళ్ళి, బాధితులను పరామర్శించి, వితరణ అందించారు. ఈ సంధర్భంగా మాదిరెడ్డి.సత్తిబాబు బాధితులను ఉద్దేశించి మాట్లాడారు. రెండు ప్రమాదాల్లోను బాదితులు తీవ్రంగా నష్టపోయారాన్నారు. ప్రమాద సమయంలో బాదితులు ఎవరు ఇళ్ళలో లేకపోవటంతో, ఇళ్లలోని డబ్బు, పట్టాదారు పాసు పుస్తకాలు,ఆధార్ కార్డులు,విలువైన వస్తువులు, బట్టలు పూర్తిగా బుగ్గిపాలు అయ్యాయాన్నారు. ప్రభుత్వం వారికి పక్కా ఇళ్ళు మంజూరు చేయాలని, కోల్పోయిన ఆధారాలను తిరిగి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా.రామారావు, కుందులూరు సర్పంచ్ బంధం.జయ, రేఖపల్లి ఎంపిటిసి బంధం. విజయలక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూట్ మెంబర్ బొడ్డు.సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిది చిక్కాల బాలకృష్ణ( బాలు ), ఎస్.సి సెల్ మండల నాయకులు మాచర్ల.వెంగలరవు, బంధం.రాజు, తెల్లం.తమ్మయ్య, మడకం.కన్నారావు, మాడి.ముత్యాలరావు, కుంజా.నాగేశ్వరావు, సోడి.రామారావు,కారంగూడెం పటేల్ కారం.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా లో రెండవ రోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతం:

**92 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు:**



పాడేరు,మార్చ్19,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు రెండవ రోజు బుదవారం ప్రశాంతంగా ముగిశాయి.అల్లూరి జిల్లాలో 71 పరీక్ష కేంద్రాల్లో 11,54 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకావాల్సి ఉండగా 11,456 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయగా 92 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. ప్రైవేటు విద్యార్థులు ఎనిమిది మందికి గాను ముగ్గురు పరీక్షలు రాయగా ఐదుగురు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. అలాగే జిల్లాలో ఓపెన్ పదవతరగతి విద్యార్థులు 1139 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 977 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 162 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు తెలియజేసారు.రెండవ రోజు జిల్లా లో ఎక్కడా విద్యార్థులు దీబార్ కాలేదని పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా జరుగుతున్నాయని 71 పరీక్ష కేంద్రాల్లో 71 సిట్టింగ్ స్క్వాడ్ 8 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి ఈ కేంద్రంలో మాస్ కాపెంగ్ జరగకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## ఉద్యమ్ (యాప్) లో పరిశ్రమలు రిజిష్టేషన్ లకు ఆహ్వానం

## జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్

పాడేరు,మార్చ్19, ప్రభాతవార్త:

ఉద్యమ్ (యాప్) లో పరిశ్రమలు రిజిష్ట్రేషన్ లకు ఆహ్వానిస్తునట్లు జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్ బుధవారం పేర్కొన్నారు.అల్లూరి జిల్లా లో జిల్లా కలక్టరు ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా లో పరిశ్రమల సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల నమోదు చేయడం జరిగినదిని తెలిపారు. సర్వే లో నమోదు చేయని యూనిట్లు కు ప్రత్యక వర్క్ షాప్ ద్వారా ఉద్యమ్ యాప్ లో రిజిష్ట్రేషన్ చేయడం జరుగుతుందిని పేర్కొన్నారు. వారి యొక్క ఫోన్ నెం., పాన్, ఆధార్ కార్డులు మరియు బ్యాంకు ఖాతా కాపీతో ఈ నెల 20 వతేదిన అరకువ్యాలలీ యం పి డి ఒ కార్యాలయం లో ఉదయం 10:00 గంటలు నుండి సాయంత్రం 5:00 గంటలు వరకు నమోదు చేసుకోగలరని అయనతెలిపారు. ఈ రిజిష్ట్రేషన్ వలన పరిశ్రమలు కు బ్యాంకు రుణాలు, రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ రాయితీలు పొందవచ్చని మరియు వారు మార్కెటింగ్ సదుపాయాలు పొందవచ్చని తెలిపారు. కావున అన్ని వ్యాపార, పరిశ్రమల, సేవా రంగ సంస్థల ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని కోరారు.

## కాఫీ కార్మికులకు నివాస గృహాలు మరమ్మత్తు చేయాలి

**తాగునీరు మౌలిక వసతులు కల్పించాలి - సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో పార్టీ జిల్లా కార్యదర్శి డిమాండ్.**



పాడేరు,మార్చ్19,ప్రభాతవార్త

కాఫీ కార్మికుల క్వార్టర్స్ లను తక్షణమే మరమ్మత్తులు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 8 వ తేదీ నుండి 25 వరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర బుధవారం పాడేరు మండలం మినుములూరు పంచాయతీ పరిధి, కాఫీ కాలనీ లో ప్రజా చైతన్య యాత్ర సాగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స కు కాఫీ కార్మికులు తమ సమస్యలను వివరించారు. అనంతరం పి.అప్పల నరస మాట్లాడుతూ కాఫీ కార్మికులకు ఏపీ ఎఫ్డిసి నిర్మించిన క్వార్టర్స్ లన్ని మరమ్మత్తుల గురైందని, వర్షం వచ్చినప్పుడు కారిపోతుందని, విషసరిపాలతో రోజు సహసం చేస్తున్నారని పేర్కొన్నారు. కాఫీ కార్మికులను మనుషుల వలె ప్రభుత్వం చూడాలని, కనీసం త్రాగడానికి మంచినీరు కూడా అందించడం లేదని పేర్కొన్నారు. పంచాయితి నిధులతో బోర్ వేశారని,వాటిని మాత్రం కార్మికులు ప్రతి నెల డబ్బులు ఎత్తుకొని విద్యుత్ చార్జీల చెక్కిస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న కాపీ కార్మికులకు నూతనంగా నివాస గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాఫీ కార్మికులకు పెరిగిన ధరలు కనుగుణంగా కూలి సొమ్ము చెల్లించలేదని, కాఫీ బోర్డులో పని చేస్తున్న కాపీ కార్మికులకు రోజుకు 342/- రూపాయలు చెల్లిస్తుంటే ఏపీ అటవీ శాఖ మాత్రం కార్మికులకు మాత్రం కేవలం 321/- రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని కాపీ కార్మికుల పనిలో వ్యత్యాసం లేదని,కానీ ఏపీ అటవీ శాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కాపీ కార్మికులతో వెట్టి చాకిరి చేసిస్తున్నారని ఆరోపించారు. కూలి రేట్లు పెంచుతామని హామీ ఇచ్చిన యాజమాన్యం నేటికీ పెంచలేదన్నారు. క్షేత్రస్థాయిలో కాపీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేస్త్రీలు నియమిస్తామని చర్చ సందర్భంగా హామీ ఇచ్చిన అధికారులు ఆరు నెలల కావస్తున్న కనీసం స్పందించడం లేదన్నారు. ఏపీ ఎఫ్ డి సి కార్మికుల మంచి చెడ్డ పట్టించుకోవడంలేదని, అలాగే మిన్యూములూరు పంచాయతీ కూడా ఏపీ అటవీ శాఖ మీద నెట్టేసి చేతులు దులుపుకున్నారు. అటవీ శాఖ తీవ్రమైన నిర్లక్ష్యం గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎల్. సుందర్రావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంతల దాసు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరరించిన కలెక్టర్

పాడేరు,మార్చ్ 19, ప్రభాతవార్త:



ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డైరీ ని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ బుధవారం ఆయన చాంబర్లో డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సర్వీసెస్ సంబంధించిన ఉత్తర్వులు మరియు నిబంధనలు, జి ఓ లు డైరీలో పొందుపరచడం పట్ల అభినందిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే. పద్మలత, ఏపీ ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సెక్రటరీ మరియు జాయింట్ సెక్రెటరీ వి.త్రినాధరావు, బి. శ్రీనివాసరావు, సెక్షన్ సూపరింటెండెంట్ లు , సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు కల్పించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకోండి

**టైలరింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రధానం చేసిన ఎస్పీ అమిత్ బర్దర్**





అరకులోయ, మార్చి 19, ప్రభాత వార్త :-

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకలోయ మండల కేంద్రం లో బుధవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంకల్ప్ లో భాగంగా సరళ్ కార్యక్రమం జరిగింది. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి నేతృత్వంలో , స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పాల్గొని, టైలరింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన నిరుద్యోగ మహిళలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అలాగే మహిళలు తయారుచేసిన బట్టలు వివిధ రకాల బ్యాగులను తిలకించారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ పోలీసులు చేపడుతున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా, సామాజికంగా, ఉన్నతంగా జీవించి, కుటుంబాలకు, నివసిస్తున్న ప్రాంతాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో ప్రతి ఒక్కరికి మంచి ప్రతిభ ఉందన్నారు. అల్లూరి జిల్లాలో పోలీసులకు యూనిఫార్మ్ లు కుట్టించే బాధ్యతను శిక్షణ పొందిన మహిళలకు అప్పగిస్తామన్నారు. అలాగే మహిళలకు ఉపాధి కల్పించడంలో భాగంగా ఏజెన్సీలో జరిగే వారపు సంతల్లో త్వరలో టైలరింగ్ మిషన్ లతో కూడిన స్టాల్ ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కుటుంబంలో పిల్లలకు సొంతంగా బట్టలు కుట్టి ఇవ్వాలని, అలా చేసిన నాడు పిల్లలు ఎంతో సంతోషిస్తారని ఎస్పీ చెప్పారు. ముందు నమ్మకం పెరగాలని, అలా నమ్మకం ఏర్పడిన నాడు ఉన్నత స్థానంలో నిలబడడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం ముంచింగ్ ఫుట్ కు చెందిన జీవన తన ప్రతిభను నిరూపించుకొని డి.ఎస్.పి అయ్యిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రతి ఒక్కరూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సబ్ డివిజనల్ పోలీస్ అధికారి షేక్ సహబాజ్ అహ్మద్, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి డాక్టర్ రోహిణి మాట్లాడుతూ పోలీసులు చేపడుతున్న స్వయం ఉపాధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన మహిళలు గ్రామాల్లో కుటుంబ సభ్యులకు బంధువులకు తెలియపరచాలన్నారు. భవిష్యత్తులో పోలీస్ శాఖ నిర్వహించే కార్యక్రమాలను కూడా సద్వినియోగపరచుకోవాలని చెప్పారు. కాగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ గిరిజన మహిళలకు టైలరింగ్ శిక్షణ మరియు స్వయం ఉపాధి కల్పన కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో కృషి టెక్నో సాఫ్ట్ సొల్యూషన్ మరియు దండకారణ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు జిల్లాలోని అనంతగిరి, అరకు, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచింగ్ ఫుట్, జీకే వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన 115 మంది గిరిజన నిరుద్యోగ మహిళలకు కేంద్ర ప్రభుత్వ సంకల్ప్ లో భాగంగా సరళ్ కార్యక్రమం కింద స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో పోలీసులు శిక్షణ నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు అచ్యుతాపురం కు చెందిన బ్రాండెక్స్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో దండకారణ్య ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు శ్రీను బాబు టీచర్ , కృషి టెక్నో సాఫ్ట్ సొల్యూషన్ డైరెక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సి ఏం జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జిల్లా చైర్పర్సన్ సుభద్ర,మాజీ ఎంపి మాధవి:



పాడేరు,మార్చ్19,ప్రభాతవార్త:

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన వై సి పీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి.ఈ సందర్బంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,మన్యంలో నెలకొని ఉన్న సమస్యలపై జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఆరకుమాజీ ఎంపీ గొడ్డేటి మాధవి,మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి,మాజీ జీసీసీ చైర్మన్ శోభా స్వాతిరాణి,అరకు జడ్పీటీసీ శెట్టి రోషిని, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మూర్తి , అశోక్ పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యవసర వస్తువుల కిట్లు అందజేత

కూనవరం, మార్చి 19, ప్రభాతవార్త :





గిరిజనులకు నిత్యవసర వస్తువుల కిట్లను అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కూళ్ల పాడు గ్రామంలో ఎస్ డి ఎస్ ఫౌండేషన్ ద్వారా 137 కుటుంబాలకు వెయ్యి రూపాయలు విలువచేసే నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు. అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేశుల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. కూళ్లపాడు గ్రామంలోని ప్రజలు "మా ఊరు శుభ్రత " అనే కార్యక్రమ%శీ% ద్వారా వారి గ్రామంలో కాలువలను శుభ్రం చేసి స్వచ్ఛందంగా శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛందంగా నిత్యవసర వస్తువులు, దుస్తులు, బెడ్ షీట్లు అందించిన ఎస్ డి ఎస్ ఫౌండర్ ఉండవల్లి గాంధీకి రంజిత్ కుమార్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమలో ఎస్ డి ఎస్ కోఆర్డినేటర్ నిరుపతి రవి, తెలుగు యువత నాయకులు గీగా రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 21న అరకులోయలో ఉచిత కంటి వైద్య శిబిరం

అరకులోయ, మార్చి 19, ప్రభాతవార్త,:-

అరకులోయ గిరిజన మ్యూజియం ప్రాంగణం వద్ద ఈనెల 21వ తేదీ శుక్రవారం నాడు స్థానిక తేజ మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం జరగనుంది. ఈ శిబిరంలో విశాఖ, నాయుడు తోట కు చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యాధికారులు పాల్గొని సేవలు అందివ్వనున్నారు. సందర్భంగా తేజ మెడికల్ యజమాని గెద్దం నర్సింగరావు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని చెప్పారు. ఈ సబిరంలో కంటికి సంబంధించిన వివిధ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు ఉన్నవారికి ఉచితంగా చంటి శాస్త్ర చికిత్సలు కూడా చేయబడతాయని తెలియజేశారు. ఉచిత కంటి వైద్య శిబిరం సేవలను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## డైరీ నగర్‌ను దత్తత తీసుకున్న సిఆర్పిఎఫ్

**ఎంపీపీ అనూష దేవి,సర్పంచ్ పుష్పలత తో కలిసి తొలిసారి గ్రామంలో పర్యటించిన సిఆర్పిఎఫ్ కమాండెంట్ డి .వినీత.**

చింతపల్లి మార్చి 19 ప్రభాతవార్త.





చింతపల్లి మండలం చింతపల్లి పంచాయతీ పరిధిలోని డైరీ నగర్ గ్రామాన్ని సెంట్రల్ రిజర్వ్ ప్రొటెక్షన్ ఫోర్స్(%జఞాశీ%) దత్తత తీసుకుంది. ఈ గ్రామాన్ని మంగళవారం రాత్రి సీఆర్పీఎఫ్ కమాండెంట్ డి.వినీత తన సిబ్బంది, స్థానికఎంపీపీ కోరాబు అనూష దేవి సర్పంచ్ దుర్గా పుష్పలత తో కలిసి ఆ గ్రామాన్ని మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆమె సమావేశమై మాట్లాడారు.గ్రామంలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా తమ బృందం ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్న గ్రామం కావడంతోనే తాము డైరీ నగర్ ను దత్తత తీసుకున్నామని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థిలు ఉపాధి కోసం తరలి వెళ్తున్న వారి వివరాలు మరియు వ్యవసాయం చేసుకుంటున్న వారి వివరాలు సేకరిస్తున్నామని ఎవరికి ఏ రకంగా ఉపయోగపడగలమో చూస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్స్ డెవలప్ చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ఆలోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ కార్యక్రమమైనా స్థానిక ప్రజాప్రతినితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆదివాసి గ్రామాలలో పనిచేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని కల్మషం లేని గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలనది తన తపనని, ఆ దిశగా కొంతమేరైన గిరిజన ప్రజలకు సహాయపడాలని ఆశగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు డైరీ నగర్ వాసులు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నెల పంచాయతీ సమస్యలపై సిపిఎం ఆరా



అరకు రూరల్, మార్చి 19, ప్రభాతవార్త :-

అరకు లోయ మండలం గన్నెల పంచాయతీ లో నెలకొన్న సంస్థలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి వి జయ బుధవారం గన్నెల పంచాయతీలో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గన్నెల పంచాయతీ పరిధిలోకి వచ్చే చిడివలస, శభక గ్రామాల్లో పలు సమస్యలు తీష్ట వేశాయని చెప్పారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. తాగునీరు, పోడు సాగు చేస్తున్న రైతులకు పోడు పట్టలు మంజూరు చేయాలని అన్నారు. ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయాలని చెప్పారు. ప్రభుత్వ హామీలు అమలు పరచాలన్నారు . మంచినీరు, సిసి రోడ్డు, డ్రైనేజీ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పి రామన్న, పంచాయతి నాయకులు ఓ అప్పలస్వామి పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో 10 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి- బ్రహ్మజీ రావు

ముంచంగిపుట్టు మార్చి 19,(ప్రభాతవార్త)::::



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని బాలురు 1, బాలికలు 1, తోపాటు జోలాపుట్టు లో గల జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీ రావు ఆకస్మికతనికి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర నియమించి , ఏ విధమైన అవకతవకాలు జరగకుండా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. జోలపుట్టు పరీక్ష కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన వెల్లడించారు. పరీక్ష కేంద్రంలో చూసి కాపీ కు ఇన్విజిలేటర్లు ప్రోత్సహిస్తున్నారని పుకార్లు పట్ల ఆయన స్పందించారు. పరీక్ష కేంద్రంలో అన్ని గదుల్లో సీసీ కెమెరాలు అమర్చబడి, పోలీసు బందోబస్తు పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగుతుందన్నారు. అనంతరం ఫ్లైయింగ్ స్క్వాడ్ నాగభూషణ్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేపట్టారు. ఎటువంటి చూసి రాతలకు తావా లేకుండా పటిష్టమైన పోలీస్ బందో బస్తీతో పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

జోలపుట్టు పరీక్ష కేంద్రంలో తెలుగు పేపరు మొదటి రోజే చూసి కాపీ జరిగిందని బయట పుకార్లు వినిపిస్తున్నప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వాసిస్తూ వెళ్లిపోవడం పట్ల ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని బయట వ్యక్తులు విమర్శిస్తున్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో చూసి కాపీ కి ప్రోత్సహించకుండా ఇన్వేజ్ లెటర్లు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని, మెరుగైన విద్యను అందించే విధంగా కృషి చేయాలని బయట వ్యక్తులు కోరుకుంటున్నారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ కే కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోషణ్ బి పడాల్ పథకంలో శిక్షణ కార్యక్రమాలు.

**చింతపల్లి సిడిపిఓ రమణి.**



చింతపల్లి మార్చి 19 ప్రభాతవార్త.

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతపల్లి కార్యాలయ పరిధిలోని 254 అంగన్వాడి కేంద్రములకు పోషణ్ బి పడాల్ పథకంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 20 నుండి 22 వరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం జరుగుతుందని సిడిపిఓ జీ. రమణి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో పోషణ కార్యక్రమం, ఎదుగుదల, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలను ఇచ్చే ఆహార పదార్థాలను ఎలా తీసుకోవాలి, తల్లి ఎటువంటి జాగ్రత్తలు తీసుకుని పిల్లల పట్ల ఇంకా జాగ్రత్త ఎలా వహించాలి అనేదానిపై ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 20 నుండి 22 వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో ఉన్న 254 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన కార్యకర్తలు సహాయకులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో పేసా చట్టం

**అమలు చేసి గ్రామాలు అభివృద్ధికి కృషి చేయండి:**

**పంచాయితీ రాజ్ ఛాంబర్**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, కేశవరావు,లక్కు పిలుపు:**

పాడేరు,మార్చ్19,ప్రభాతవార్త:







గిరిజన ప్రాంతంలో పేసా చట్టం 1996 నుంచి అమలులో వచ్చింది ప్రభుత్వం 2014 నుంచి అమలు లో వచ్చిందనీ ఈ చట్టం ప్రతి గ్రామ సభ సభ్యులు ఉపయోగించి గ్రామ అభివృద్ధికి సహాకరించాలని పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు,అధ్యాపకులు సి హెచ్ కేశవరావు పిలుపు నిచ్చారు.బుదవారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో పాడేరు మండలం పెసా చట్టం సమావేశం మండల పెసా మాజీ ఫొరం అధ్యక్షులు సల్ల రామక్రిష్ణ,నాయకులు పాలికి లక్కు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసా చట్టం ప్రతీ గ్రామాల్లో అమలు చేసి చట్టం పటిష్టంగా ఉండేలా అందరూ కృషి చేయాలని ప్రతినిధులు పిలుపు నిచ్చారు.సమావేశం అనంతరం పాడేరు మండలం పేసా చట్టం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పేసా చట్టం మండల కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా సల్ల రామకృష్ణ, గౌరవ సెక్రటరీగా లకే అబ్బాయి దొర, మండలం ఫొరం అధ్యక్షులు గా వంజంగి రమేశ్ నాయుడు, కార్యదర్శి గా బోనంగి రమణ, ఉపాధ్యాక్షులు గా రొబ్బ కృష్ణరావు, బర్సింగి శ్రీనివాసరావు, కొర్ర బాలరాజు, పాలవేలి, సహాయకార్యదర్శి గా సహాయ కార్యదర్శిగా ఎస్.యూవరాజు, గబ్బడ త్రినాధ్, బి. సింహాచలం , కుడా వెంకటేష్, పాలికి లక్కు కొశధికారి గా ,కొట్టగుల్లి సింహాచలం నాయుడు, సభ్యులు గా కొండపల్లి కాంతారావు, గెమ్మెల్లి వాసుదేవరావు, లింగేరి సుందరావు, అయ్యప్ప పాత్రుడు, మోహనరావు, పి మాణిక్యం, కిముడు నాగరాజు, డి.విజయకుమారి, ఎస్.చిట్టిబాబు, దల్లపల్లి బొంజుబాబు, సౌమ్యల్ ని మండలం పేసా చట్టం సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం రెండు సంత్సరాలు పాటు పదవికాలం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గా వంజంగి రమేష్ నాయుడు మాట్లాడుతూ మండలం లో పేసా చట్టం అమలు చేయడానికి మండలం లో 68 హేబిటేషన్ లో అమలు చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. పంచాయితీ రాజ్ ఛాంబర్ రాక్ష్రట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు మాట్లాడుతూ సభ్యులు అందరు చట్టం ని పటిష్ట%శీ%గా అమలు చేయాలని అయన సూచించారు.అధ్యాపకులు క్ హెచ్ కేశవరావు, మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పేసా చట్టం 1996 నుంచి అమలులో వచ్చింది ప్రభుత్వం 2014 నుంచి అమలు లో వచ్చిందనీ దినినీ ప్రతి గ్రామ సభ సభ్యులు ఉపయోగించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలనీ అయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండలంలో ఉన్న పెసా చట్టం గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రండి

**జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్:**

పాడేరు,మార్చ్19, ప్రభాతవార్త:



జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులైన యువతీ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రక్తదానంతో అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడ అవకాశం ఉన్నందున, రక్తదానం వల్ల ఎటువంటి నష్టం లేనందున అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడడానికి యువత ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ రక్తదాన శిబిరాలు 21వ తేదీ శుక్రవారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, 22వ తేదీన శనివారం చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నందున రక్త సేకరణ అత్యవసరంగా భావించి అత్యధిక మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని అందించాలని సూచించారు.

## ఉపాధి హామీ పథకంలో

## అవకతవకలకు తావు లేకుండా చూడాలి.





హుకుంపేట, మార్చి 19, ప్రభాతవార్త:

పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పథకం అమలులో అవకతవకలు చోటు చేసుకోకుండా అభివృద్ధిలో దూసుకుపోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌస్ శ్రీ విద్యాసాగర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 52 కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పనులు జరగక మరొక 50 కోట్ల పనులు జరగవలసి ఉందని పేర్కొన్నారు. అలాగే మండలంలో బూర్జ పంచాయితీ మొదటి స్థానం అత్యధికంగా పనులు జరిగాయని అలాగే 33 పంచాయతీలలో కూడా బూర్జ పంచాయతీ ని ఆదర్శంగా తీసుకుని ఉపాధి హామీ పనులు జరిగేటట్టు ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉపాధి హామీ పనులు రైతులకు ఉపయోగపడేటట్టు ఉండాలని సూచించారు. అల్లూరి జిల్లాలోనే హుకుంపేట మండలానికి ఉపాధి హామీ పనులలో ప్రత్యేకమైన స్థానం ఉందని వాటిని కాపాడుకొనడం కోసం అందరూ ఎక్కువ శ్రమించవలసి ఉంటుందని చెప్పారు. గ్రామాలలో నిరుపేద రైతుకి ఆర్థిక అభివృద్ధి తోడ్పడడం కోసం ఉపాదా హామీ పనులు ఎంతగానో ఉపయోగపడుతుందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఉపాధి హామీ నిజనిర్ధారణ ప్రజా వేదికలో ఫీల్డ్ అసిస్టెంట్లు పై ఎటువంటి తప్పుడు ఆరోపణలు వచ్చిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజబాబు, ఎంపీడీవో రమాదేవి విజిలెన్స్ అధికారి నిర్మలాదేవి, అరుకు క్లస్టర్ ఏపీ పవన్ కుమార్, ఏపీ లింగమూర్తి, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి రాజు ,టెక్నికల్ డిఆర్పి పి షణ్ముఖ ,తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఎంపికలో దళారుల దందా......

**సమాచార గోప్యతతో అర్హులకు అన్యాయం.... సబ్సిడీ పవర్ స్ప్రేయర్ల పంపిణీలో అవకతవకలు**

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాత వార్త



ఐ.టి.డి.ఏ సబ్సిడీ స్పెయర్ల ఎంపికలో దళారులు దందా కొనసాగుతోంది. గిరిజనులు అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఐ. టి. డి. ఏ దళారులకు కాసులు పంటగా మారింది. రాజవొమ్మంగి మండలంలో 72 మంది గిరిజన కొండరెడ్డి రైతులు తొంబై శాతం సబ్సిటీ ప్రేయర్ల ల కోసం రాజవొమ్మంగి సచివాలయానికి వెళ్లి ధరకాస్తు చేసుకొన్నారు. వారిలో కేవలం 50 మందికి అవకాశం ఉన్నా డి. డి.చెల్లించాలని చెప్పకుండా సమాచార గోప్యతను పాటించి అర్హులకు అన్యాయం చేశారని తేటతెల్లమవుతోంది. వంచంగి పంచాయితీ జి. కొత్తపల్లి గ్రామం నుండి 20 మంది గిరిజన కొండరెడ్డి రైతులు స్పెయర్లు కోసం చికిలింత సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ వివరాలు ఇచ్చినట్లు కొర్రాబు శ్రీనురెడ్డి అందించినట్లు ప్రభాతవార్తకు తెలిపారు అజాబితాలో ఉన్న పేర్లలో కొర్రాబు పార్వతి, కొచ్చా వెంకయ్యమ్మ, కొర్రాబు సత్తిబాబు, యాట్ల రామారావు, మాకాద లక్ష్మి పేర్లు 72 మందిలో ఉన్నాయి. కాని ఒక్కరికి కూడా స్పేయర్ ఇవ్వలేదు. వంచంగి పంచాయితీ ఉపసర్పంచ్ యాట్ల వెంకటలక్ష్మి భర్త కావడం విశేషం. వంచంగి పంచాయితీ సర్పంచ్ కొర్రాబు పద్మావతి కూడా అదే గ్రామ కావడంతో బాటు వారి తండ్రి రాంబాబు పేరు కూడా స్పెయర్ కు ఇచ్చామని, మాకే ఇలా జరిగే మేము ప్రజలకు ఏమి చెబుతామని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జాబితాలో ఉన్న పేర్లు ప్రకారం వేరొకరికి ఇచ్చారా, వేరొక జాబితా ప్రకారం అర్హులైన వారికి అన్యాయం చేశారా అనే విషయం జరిగిన అవకతవకలపై బహిర్గతం కావాలని సర్పంచ్ పద్మావతి పి. ఓ, జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. ప్రేయర్ల కోసం ఎంపిక చేసిన వారి జాబితా, స్ప్రేయర్లు పంపిణీ చేసిన వారి జాబితా సచివాలయం వద్ద ప్రదర్శించాలని దరఖాస్తు చేసుకున్న ఆదివాసీలు అధికారులను కోరుతున్నారు

## బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి. వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ టి .సునీత.



చింతపల్లి మార్చి 19 ప్రభాతవార్త.

బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి పౌరుడు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మేధావులు విద్యార్థులు గ్రామస్తులు మరియు స్వయం సహాయక సంఘాలు కలిసి రావాలని వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం డైరెక్టర్ టి .సునీత పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బాల్య వివాహాల రహిత భారతదేశం అనే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల శరీరం మానసిక స్థితి దెబ్బ తింటుందన్నారు . శరీరంలో తగిన మార్పులు జరగక ప్రసవాలు వంటివి కష్టతరం అవుతాయి అన్నారు. పురుషులకు 21 సంవత్సరాలు, స్త్రీలకు 18 సంవత్సరాలు నిండితే గాని వివాహాలు చేయకూడదన్నారు. ఇప్పటికీ చాలామంది గిరిజన ప్రాంతాల్లో బాల్యవివాహాలను జరిపిస్తున్నారని వాటిని అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే వివాహం చేసుకునే వారిని, తల్లిదండ్రులను తల్లిదండ్రులను చైతన్య పరచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి సుబ్బారావు, కౌన్సిలర్ సంధ్య, సామాజిక కార్యకర్తలు స్వర్ణలత భారతి సంధ్య చిలకమ్మ మరియు డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న మాణిక్యాలరావు ఆదర్శనీయుడు



మాకవరపాలెం, మార్చి 19, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న బొంతు మాణిక్యాలరావు సిబ్బందికి ఆదర్శనీయుడుగా నిలుస్తారని విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ విడి వి రామకృష్ణారావు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక సబ్ స్టేషన్ పరిధిలోని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిఈతోపాటు ఇతర అధికారులు మాణిక్యాల రావును సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖలో మాణిక్యాలరావు చేసిన సేవలకు లైన్ మెన్ దివాస్ 2025 జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం ఈ ప్రాంత విద్యుత్ శాఖ ఉద్యోగులకు గర్వకారణ మని కొనియాడారు. కార్యక్రమంలో ఏడిఇ కె.త్రినాద్ రావు మాట్లాడుతూ ఏశాఖలో పనిచేసిన ఏ స్థాయి ఉద్యోగమైనా క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ ఉన్నతాధికారులతో పాటు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేసిన మాణిక్యాలరావుకు జాతీయస్థాయిలో పురస్కారం లభించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాకవరపాలెం ఏఈఈ బాలకృష్ణ మాట్లాడుతూ మాణిక్యాలరావు జాతీయ స్థాయిలో అవార్డు పొందడం అంటే మాకవరపాలెం సబ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఈసత్కారం దక్కినట్లుగా భావించాలన్నారు. సన్మాన గ్రహీత జాతీయ లైన్మెన్ దివాస్ 2025 పురస్కార గ్రహీత బొంతు మాణిక్యాలరావు మాట్లాడుతూ తనకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది అంటే విద్యుత్ శాఖలో ఉన్నత అధికారులతో పాటు నాతో పని చేసిన ప్రతి ఒక్క ఉద్యోగి వలనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం డివిజన్ పరిధిలోని ఇంజనీరింగ్ అధికారులు పాల్గొనగా, అయిన ఇన్స్పెక్టర్లు గొలిగొండ నుంచి రాజు, నక్కపల్లి నుంచి వల్లి విద్యుత్ కాంట్రాక్టర్లు తమనార అప్పలనాయుడు మా కొరపాలెం సబ్టేషన్ పరిధిలో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్మెన్లు సబ్ స్టేషన్ ఆపరేటర్స్ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# తాను గౌరవిస్తే పోరంబోకులచే తననే విమర్శిస్తున్నారు.

## నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం,మార్చి 19,ప్రభాతవార్త:



నూకాలమ్మ తల్లి గుడికి సంబంధించి తాను గౌరవంగా గౌరవ స్పీకర్ అయ్యన్న అని సంభోవిస్తే అయ్యన్నపాత్రుడు ఒక పోరంబోకు చేత తనపై విమర్శలు చేయించారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తమకు గౌరవం ఇస్తే తాము గౌరవిస్తామన్నారు. స్పీకర్ అయితే ఎవరికి గొప్ప అని ధ్వజమెత్తారు. 2019 డిసెంబరులో తర్వాత టెండర్లు పిలిపి నూకాలమ్మ తల్లి గుడి కడితే తమ హయాంలో కట్టామని స్పీకర్ అనడం సిగ్గుచేటన్నారు. లేనిపోని మాటలు మాట్లాడితే ప్రజలు నమ్మరన్నారు. రూ. 10 లక్షలు సిఎంఆర్ అధినేత ఇస్తే ఆలయ చైర్మన్ ప్రతీ పైసా గుడి కోసం కడితే దానిపై కూడా ఆరోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. రూ.20లక్షలు సిఎంఆర్ అధినేత శ్మశానానికి ఇస్తే దానిపై మాట్లాడరన్నారు. మీరు చేస్తే నీతి మేము చేస్తే అవినీతా అని ప్రశ్నించారు. రోలుగుంట మండలంలో క్వారీల్లో లక్షల రూపాయలు దండుకుంటున్నారని విమర్శించారు. ఎవరైనా అడిగితే ఏపీ ట్యాక్స్ అంటున్నారని, త్వరలో ఏ అంటే ఏంటో పీ అంటే ఏంటో తెలుస్తుందన్నారు. అనాడు అధికారంలోకి రాకముందే లేటరైట్ అడ్డుకుంటామని బిల్డప్ ఇచ్చారని, ఇప్పుడు లేటరైట్ రైట్ రైట్ అంటున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తరిమికొడతారన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులు పంపిణీ



చోడవరం, మార్చి 19, ప్రభాతవార్త

చోడవరం మండలం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు చోడవరం టౌన్ పరిధిలో టౌన్ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు పంపిణీ చేయగా మండలంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ జెడ్పిటిసి మత్స్య రాజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆధ్వర్యంలో టిడిపి గుర్తింపు కార్డులు చోడవరం మండలంలో 31 గ్రామపంచాయతీలకు పంపిణీ చేశారు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు ఇచ్చి వ్యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు అలా చేసినట్లయితే పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తద్వారా క్రియాశీలకం ద్వారా గుర్తింపు పొందిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఘనంగా భజన సంకీర్తన.!

నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

నక్కపల్లి పట్నంలోని బండారుపేట వద్ద అత్యంత వైభవంగా నిర్మించిన శ్రీ కోదండ రాముని ఆలయ ప్రతిష్ట సందర్భంగా మండ లంలోని చిన్నదొడ్డిగళ్ళుకు చెందిన కోదండ రామ భజన సమాజం సత్య సాయి భక్త మార్కండేయ భజన సమాజం నిర్వహించిన భజన సంకీర్తన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ నిర్వహకులు భజన బృందం సభ్యులను అభినందించారు.



# పంచాయతీ కార్యదర్శిలు పి.4 సర్వే, ఇంటి పన్నులు వసూళ్లపై దృష్టి సారించాలి

పాయకరావుపేట రూరల్, మార్చి 19, ప్రభాతవార్త




మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ పి.4 సర్వే, ఇంటి పన్నులు వసూళ్లపై దృష్టి సారించాలని ఎంపిడిఓ ఎ జయప్రకాశ రావు తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యదర్శిల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ఎంపిడిఓ జయప్రకాశరావు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిలు ఇంయింటికీ వెళ్లి పి.4 సర్వే చేపట్టాలని, 100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని ఆదేశించారు. తడి చెత్త – పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, కరెంట్ బిల్లులు చెల్లింపులు (సీసీ ఛార్జీలు) లపై వివరించా లన్నారు. అదేవిధంగా పిఎల్ పురంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ విస్తరణ అధికారి (పిఆర్ అండ్ ఆర్డి) చెక్కా చంద్రశేఖర రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర





నర్సీపట్నం(నాతవరం),మార్చి 19,ప్రభాతవార్త

జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసైని కులు పని చేయాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీపీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర పిలుపుని చ్చారు. నాతవరంలో మంగళవారం సాయం త్రం పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకట రమణ అధ్యక్షతన ఆత్మీయ సమావేశంను నిర్వ హించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతీ జనసైనికులు పని చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం అందరు నడుచుకోవాలని చెప్పారు. విభేదాలకు, పంతాలకు దూరంగా ఉండాలన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రగడ కృష్ణబాబు, గొంప కృష్ణకుమార్, బైన మురళీ, గుడివాడ అసన్ కుమార్, వర్రే నరసింహం, మంగళా భాస్కరరావు, పొన్నం పోతురాజు, ఈరుడు బద్రి, చినరాజు, జిల్లా అశోక్ తదితర జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గణేష్ గౌరవం, పద్ధతుల గురించి మాట్లాడడం ఆశ్చర్యకరం

## నర్సీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం,మార్చి 19,ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గౌరవం, పద్దతుల గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యకరంగా ఉందని జనసేన పార్టీ నర్సీ పట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆరో పించారు. బుధవారం ఆయన నర్సీపట్నంలో మీడియాతో మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో తాను జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ నెలకొన్న సమస్యలపై మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే గణేష్ అక్కడ ఉన్న చిల్లర వ్యక్తులచే తనను దూషించారని చెప్పారు. తనను తిట్టిన వారి వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి సునకా నందం పొందారని విమర్శించారు. నూకా లమ్మ గుడికి రూ.10 లక్షలు సిఎంఆర్ అధినేత ఇస్తే డబ్బులు ఏమయ్యాయని అడిగితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. నూకాలమ్మ మరిడమ్మ పండుగలు నిర్వహించినప్పుడు స్టేజీ ప్రోగ్రాం లేకుండా చేశారన్నారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ ను స్టేజీ ఎక్కించి ప్రోగ్రాలు అంతరాయం కలిగించారన్నారు. ఇటువంటి అరాచకాలతోనే ప్రజలు బాపిరాజు కొత్తపల్లిలో కూర్చోబెట్టారన్నారు. సీఎంఆర్ అధినేత శ్మశానాన్ని ఎంతో అభివృద్ధి చెందార న్నారు. స్పీకర్ అయిన తనకేంటి అని మాజీ ఎమ్మెల్యే నిమర్శిస్తున్నారని, నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఆంధ్రప్రదేశ్లోని 175 మందికి ఎమ్మెల్యేలకు అయ్యన్నపాత్రుడు. స్పీకర్ అన్నారు. మీ ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లపై పడిన గుంతలను పూడ్చలేని దుస్థితి మీది అని విమర్శించారు. నియోజకవర్గంలో కూటమి హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి నెంబర్ 1 మోడల్ నియోజకవర్గంగా చేయడమే తమ లక్ష్యమన్నారు. అభివృద్ధికి సహకరించాలని నీచ రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. మీ హయాంలో 10లక్షల రూపాయలు కూడా తీసుకురాలేని పరిస్థితి ఉందన్నారు. క్వారీల గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే గణేష్ లేదని, మాకవరపాలెం మండలం జీ.వెంకటాపురం ఓ క్వారీ యాజమాన్యం ముడుపులు ఇవ్వకపోతే ఈ క్వారీని మూసివేయించలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని సూర్యచంద్ర హితవు పలికారు.

# 5529 మంది ఈ కేవైసి తప్పనిసరి

## తహశీల్దార్ చిన్నికృష్ణ

సబ్బవరం, మార్చి 19, ప్రభాతవార్త



రేసును తీసుకుంటున్న వారిలో 5529 మంది ఈకెవైసి తప్పనిసరి అని తహాశీల్దార్ పి చిన్ని కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు, ఆ ప్రకటనలో సబ్బురం మండలంలో 31 రేషన్ డిపోలో 21,319 రేషన్ కార్డులు ఉండగా వాటిలో 61,173 మంది రేషను దారులు ఉండగా వారిలో 55,644 మంది ఈకేవైసీ చేయించుకున్నారని, ఇంకా 5,529 మంది ఈ కేవైసీ చేయించుకోవలసి ఉందని వారు యొక్క వివరాలు ఆయా రాసి డీలర్ల దగ్గర వివరాలు ఉన్నాయని వారు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవా లని, లేని పక్షంలో ఏప్రిల్ నుంచి రేషన్ నిలిపివేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త



జిల్లాలోని చిత్తడి నేలలను పరిరక్షించు కోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 'చిత్తడి భూముల పరిరక్షణ, నిర్వాహణ' అనే అంశంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పేస్ అప్లికేషన సెంటర్ (ఎస్ఏసీ) నివేదిక ప్రకారం జిల్లాలో 951 చోట్ల చిత్తడి నేలలున్నాయన్నారు. వాటిలో సహజంగా ఏర్పడిన జలాశయలు ఎన్ని ఉన్నాయి మరియు మండలాల వారీగా చిత్తడి నేలల డేటా ను సేకరికంచి నివేదిక ను ఇవ్వాలని డి ఎఫ్ఓను ఆదేశించారు, చిత్తడి నేలలను పరిరక్షించాల్సిన బాధ్యత ఆయాశాఖల అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం మం డలస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కమిటీ సభ్యులుగా తహసీల్దార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, ఈఓపి ఆర్డి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డిఓలు షేక్ అయిషా, వి.రమణ, జిల్లా అటవీశాఖ అధికారి ఎం సామ్యూల్, జిల్లా ఉప అటవీశాఖ అధికారి ఎ.సునీల్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా సర్వే సహాయ సంచాలకులు ఎస్ రాజా గోపాల్, అనకాపల్లి ట్రాఫిక్ డీఎస్పీ వి మోహన్ రావు, జిల్లా మత్సశాఖ అధికారి ప్రసాద్, అనకాపల్లి, యలమంచలి, నర్సీపట్నం మున్సిపాల్ కమీషనర్లు, ఫారెస్ట్ రేంజర్లు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ




అగనంపూడి, మార్చి 19, ప్రభాతవార్త

పండగ సందర్భంగా ప్రజావేగు పట్టా రామ అప్పారావు రెండు నిరుపేద అనాథ ఒంటరి మహిళలకు కు నెలవారి సరుకులు అందించారు..కొండయ్యవలస గ్రామ దేవత శ్రీ మరిడి మాంబ దేవత పండగను పురష్కరించి ఇద్దరు పేద మహిళలకు అందించారు. ప్రజావేగు మాట్లాడుతూ పేదల కడుపు ఆకలి తీర్చిన రోజే పండుగ అని అన్నారు. పండుగ రోజుల్లో దుబారా తగ్గించుకుని సేవా కార్యక్ర మాలు చేయడం అలవాటు చేసుకుంటే సమాజంలో పేదలకు మేలు చేసిన వారిగా దేవుడి ఆశీస్సులు కూడా లభిస్తాయి అన్నారు. సర్వహిత ట్రస్ట్ చైర్మన్ మస్తాను రెడ్డి పట్టా బాధితులకు బాసటగా నిలబడటం అలవాటుగా చేసుకోవడం హర్షణ్నియం అన్నారు. ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సుశీలగజేంద్ర, లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ కడిమి హనుమంత రావు,ట్రస్ట్ ప్రతినిధి లక్కరాజు రాము,లక్ష్మి చంద్ర కాంతం పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్.!



నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి యొక్క ఆదేశాలకు అనుగుణంగా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అకాడమిక్ ఆడిట్ నిర్వహణ చేపట్టారు. తుని డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా.నాగరాజు, దిల్లేశ్వరరావులు ఆడిటర్లుగా పాల్గొని పలు రకాల దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి, సూచనలు చేశారు. ఆడిట్లో ప్రిన్సిపల్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలకు బి గ్రేడ్ ని కేటాయించినట్టు ఆడిటర్ల బృందం తెలియజేశారు.

# అత్తింటి వేధింపులు భరించలేక బావిలో పడి యువతి మృతి



కసింకోట, మార్చి 19, ప్రభాతవార్త

అత్తింటి వేధింపులు భరించలేక యువతి బావిలో పడి మృతి చెందిన ఘటన మండలంలోని కన్నూరు పాలెం గ్రామంలో చోటుచేసుకుంది. కసింకోట పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం కన్నూరు పాలెం గ్రామానికి చెందిన గులిమి శివతో గాజువాక చెందిన గోలుకొండ కొండలరావు కుమార్తె కుసుమతో 2019లో వివాహం జరిగింది. వీరి దాంపత్య జీవితంలో 4సంవత్సరాలు, 2 సంవత్సరాలు వయసుగల ఇద్దరు కుమారులు ఉన్నారు. అత్యంత వారు కుసుమను అదనపు కట్నం కోసం తరచూ వేధిస్తూ ఉండేవారని, మానసి కంగా శారీరకంగా హింసకు గురి చేశారని అందు వలనే తమ కుమార్తె కుసుమను చంపే శారని, మృతురాలు తండ్రి గోల్కొండ కొండలరావు అను మానం వ్యక్తం చేస్తూ కుసుమ అత్త గులిమి అమరావతి, మామ శ్రీనివాసరావు, భర్త శివ, మరిది రామకృష్ణపై కసింకోట పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. కసింకోట పోలీసులు మృతురాలు తండ్రి కొండలరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హత్య కేసులో పోలీసులు పురోగతి

## మృతురాలు హిజ్రాగా పోలీసులు గుర్తింపు .. మిగిలిన శరీర భాగాలు లభ్యం

కసింకోట, మార్చి 19, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో సంచలనం రేకెత్తించిన హత్య కేసులో జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, జిల్లా ఇన్చార్జ్ ఎస్పి ఒకల్ జిందాల్ ఆదేశాల మేరకు మంగళవారం లభ్యమైన హత్య చేయబడ్డ శరీర భాగాలు కేసులో 24 గంటలు లోపే పోలీసులు కేసులో పురోగతి సాధించారు. కసింకోట మండలం బయ్యవరం వద్ద బ్రిడ్జి కింద లభించిన కుడి చేయి కాళ్లు భాగాలు లభించి, మిగతా మొండి తల ఎడమ చేయి శరీర భాగాలు కనిపించక పోవడంతో జిల్లాలో ఒక ఎంత సంచలనం రేపింది. జిల్లా ఇన్చార్జి ఎస్పి ఒకరి జిందాల్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని 8 బృందాలను ఏర్పాటు చేసి కేసును చేదించారని సమాచారం. బుధవారం హత్యకు గురైన మహిళ హిజ్రాగా పోలీసులు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి అనకాపల్లి ముత్రాసు కాలనీకి మైపాలి దిలీప్ శివ శంకర్ అలియాస్ దీపు అని పోలీసులు గుర్తించారు. హత్యకు గురైన మొండెం కసింకోట మండలం తాళ్లపాలెం బ్రిడ్జి కింద మూట కట్టి ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. అలాగే తల ఎడమ చేయి భాగాలను అనకాపల్లిలోని డైట్ కాలేజీ సమీపంలో పోలీసులు గుర్తించారు. హిజ్రా హత్యకు సంబంధించి ముద్దాయిని కూడా పోలీసులు అదుపులో తీసుకున్నట్టు బోగాట్ట..? తక్కువ సమయంలోనే హత్య కేసులో పురోగతిని సాధించడంతో డిఎస్పి శ్రావణి, సిఐలు అల్లు స్వామి నాయుడు, అశోక్ కుమార్, విజయ్ కుమార్లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించినట్టు సమాచారం. ఈ కేసు విషయమై ఇంకా వివరాలు తెలియవలసి ఉంది.

## ఈసర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన



ఆముదాలవలస, మార్చి 19 ప్రభాతవార్త

రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ పీఏసీఎస్ చైర్మన్, టీడీపీ నాయకులు కూన వెంకటసత్యనారాయణ అన్నారు. ఆముదాలవలస–పాలకొండ ప్రధాన రహదారి నుంచి ఈసర్లపేట గ్రామానికి 69లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. గత వైసీపీ పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఎక్కడ రోడ్లు నిర్మించకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడవకముందే ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, బీటీ రోడ్లును వేయడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తక్కువ రోజుల్లోనే నాణ్యత ప్రమాణాలతో ఈసర్లపేట గ్రామానికి చోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు తమ్మినేని పరామర్శ

ఆముదాలవలస, మార్చి 19 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలం నిమ్మతొర్లాడ గ్రామంలో ఇప్పిలి ఆదిలక్ష్మి, సేపెనపేట గ్రామంలో సేపేనా సింహాచలం ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలియజేశారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిమ్మతొర్లాడ గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రతినిధి సోమరాజు తేజేశ్వరరావు అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను పరామర్శించారు. ఈ పరామర్శల్లో వైఎస్సార్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, కొత్తవలస వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, నాయకులు బొడ్డేపల్లి మన్మధరావు, ఇప్పిలి శ్రీను, చేపాన కృష్ణ, నక్క కన్నబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

సీతంపేట, మార్చి 19 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉన్న పథకం కింద సీతంపేట, భామిని మండలంలో పీఎం జన్‌మాన్ పథకం కింద కొత్తగా మంజూరైన మూడు అంగన్వాడీ కేంద్రాలలో హెల్పర్ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సీతంపేట మండలంలోని రేగులగూడ, దిగువ బుడగరాయి అంగన్వాడీ కేంద్రాలలో రెండు హెల్పర్ పోస్టులకు ముగ్గురు అభ్యర్థులు హాజరయ్యారు. భామిని మండలంలో మాసగూడ అంగన్వాడీ కేంద్రంలోని హెల్పర్ పోస్టుకు ఇద్దరు అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి ఐటీడీఏ పీఓ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు తదుపరి సమాచారం అందిస్తామని పీఓ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ టి.కనకదుర్గ కుసిమి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివశంకర్, సీడీపీఓలు రంగలక్ష్మి, శాంతి, భవాని, పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాన్ని పీఓ పరిశీలన



సీతంపేట, మార్చి 19 ప్రభాతవార్త

సీతంపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. దోనుబాయ్ పరీక్ష కేంద్రాన్ని ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి కె.ఆర్.పి కుమార్ సందర్శించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఊడికలపాడులో ఘనంగా అమ్మవారి తిరువీధి



కోటబొమ్మాళి, మార్చి 19 ప్రభాతవార్త

మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో బుధవారం శ్రీకొత్తమ్మతల్లి ప్రథమ వార్షికో త్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త, సర్పంచ్ నేతింటి అప్పలస్వామి చిన్నమ్మడు, వందలాది మంది భక్తులు, గ్రామస్తులచే వేద పురోహితులు సుసరాపు కృష్ణబాబు ఆధ్వర్యంలో మేళతాళాలలో, కోయి డాన్సులతో కొత్తమ్మతల్లిని ఊరేగింపుగా తిరువీధి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ భక్తులు ప్రతి ఇంటి నుంచి ముర్రాటలు తీసుకు వచ్చి అమ్మవారికి నీలాభిషేకం చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5వేల మందికి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహిళ భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రవచనకారులు సనపల కరుణ్‌కుమార్, రమణమ్మలు పాల్గొన్నారు.



## 22న మండల సర్వసభ్యసమావేశం

కోటబొమ్మాళి, మార్చి 19 ప్రభాతవార్త

ఈ నెల 22వ తేదీన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి మీ శాఖకు సంబంధించిన పూర్తి వివరాలతో అధికారులు హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు. ఈ సమావేశానికి హాజరు కాని అధికారులకు క్రమశిక్షణ చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు సిఫార్సు చేయబడుతుందని ఆయన తెలిపారు.

## టీడీపీ నాయకులు చెప్పిన వారికే ధాన్యం కొనుగోలు

### వైకాపా మండల అధ్యక్షుడు హేమసుందరరాజు



కోటబొమ్మాళి, మార్చి 19 ప్రభాతవార్త

తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు చెప్పిన రైతులకే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు టార్గెట్ ఇస్తున్నారని, మిగిలిన రైతులకు టార్గెట్ ఆయిపోయిందని చెబుతున్నారని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు పండించిన వరిసాగును రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్ముకోవాలంటే స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు చెప్పిన వారికే అధికారులు కొనుగోలు చేయడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు వైకాపా ప్రభుత్వ హయాంలో ఏ ప్రజాప్రతినిధి అవసరం లేకుండా పండించిన పంటను రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులు ధైర్యంగా అమ్ముకునేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏచిన్న పని కావాలన్న మీ పంచాయతీ టీడీపీ నాయుకులు చెబితే చేస్తామని అధికారులు చెప్పడం చూస్తే అర్థమవుతుందన్నారు. ఇప్పటికే ఖరీఫ్‌లో రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి చాలా ఆలస్యం చేసిందని ఇప్పుడు రైతు భరోసా కేంద్రాలకు టార్గెట్‌లు వచ్చాయంటే టీడీపీ నాయకులు చెప్పిన వారికే నమోదు చేస్తామనడం విడ్డూరంగా ఉందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

## ఆస్తి పన్ను లక్ష్యాలు శతశాతం సాధించాలి



ఇచ్ఛాపురం, మార్చి 19 ప్రభాతవార్త

ఆస్తి పన్ను లక్ష్యాలు శతశాతం సాధించాలని కమిషనర్ ఎన్.రమేష్ కోరారు. 2024–25 ఆర్థిక సంవత్సరం యొక్క ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీ జాగా పన్నులు, షాప్ రూమ్స్, ఆక్రమణ పన్నులు ప్రకటనల పన్నులు మొదలగు పన్నులన్నీ వసూలు వేగవంతం చేయాలని వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీజాగా పన్ను, షాప్ రూమ్ ఆక్రమణ పన్నులు, ప్రకటనల పన్నులు మొదలగు పన్నులన్నీ మార్చి నెలాఖరులోగా ప్రజలందరూ చెల్లించవల్సిందిగా కోరారు. ఇప్పటి వరకు డిమాండ్ 316.43 లక్షలకు గాను 181.25 లోలు వసూలు చేయగా 135.18 లక్షలు బకాయి ఉన్నట్లు చెప్పారు. సమావేశంలో మేనేజర్, ఆర్ఓ వై.అప్పలస్వామి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.మోహన్ పాల్గొన్నారు.

## గేట్‌లో మెరిసిన ఉద్దానం అమ్మాయి



కవిటి, మార్చి 19 ప్రభాతవార్త

బుధవారం విడుదలైన గేట్ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కవిటి ఉద్దానం ప్రాంతానికి చెందిన బల్ల సాయి తనూజ 396 ఆల్ ఇండియా ర్యాంక్‌తో ఉత్తమ ప్రతిభ సాధించింది. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తనూజ గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో బీటెక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎంతో పట్టుదలతో గేట్ పరీక్ష కోసం చదివింది. తల్లిదండ్రులు బల్ల జానకిరావు, జయమ్మ ప్రోత్సాహంతో పట్టుదలగా చదివి జాతీయస్థాయిలో 396వ ర్యాంక్ సాధించడం పట్ల ఉద్దానం ప్రాంతంలో హర్షం వ్యక్తమవుతుంది. కేంద్ర ప్రభుత్వ ఇంజనీరింగ్ కొలువుల్లో అధిక ప్రాధాన్యత ఇచ్చే గేట్ ర్యాంక్ సాధించడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయి తనూజాను తల్లిదండ్రులు, పలువురు బంధువులు అభినందనలు తెలిపారు.

## రైతు విభాగం నియోజకవర్గ నూతన అధ్యక్షులు నిమ్మగడ్డకు ఘన సత్కారం

కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతమ్మ కృషితో కొత్తూరు మండలం ఓంద్రుజోల పంచాయతీ నుంచి నియోజకవర్గ రైతు విభాగం నూతన అధ్యక్షులుగా ఎంపికైన నిమ్మగడ్డ కృష్ణమూర్తికి బుధవారం గ్రామానికి చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు,యూత్ కమిటీ సభ్యులంతా అభిమానంతో తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆదర్శ రైతు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నిమ్మగడ్డ కృష్ణమూర్తికి దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అదే విధంగా నిమ్మగడ్డ మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించి అంచెలంచెలుగా ఎదగాలని వారంతా మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

## జిల్లాలో షెడ్యూల్ ఏరియాతో కూడిన ఐటీడీఏను ఏర్పాటు చేయాలి



కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త

గిరిజన ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం జిసిసి ద్వారా ఎందుకు కొనుగోలు చేయడం లేదని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. బుధవారం కొత్తూరు మండలం ఇరపాడుగూడ, కొత్తగూడ, గొట్టిపల్లి, భూతలగూడ తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రజా చైతన్యయాత్రలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిసిసి అటవీశాఖ 21 రకాల గిరిజన ఉత్పత్తులను 2027 వరకు కొనుగోలు చేస్తామని ఒప్పందం చేసి కొనుగోలు చేయకపోవడంతో గిరిజనులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని వారంతా తీవ్రస్థాయిలో ఆరోపించారు. గిరిజన ఉత్పత్తులను గిట్టుబాటు ధర లేక వారంతా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. జీడిపిక్కలు 80 కేజీల బస్తాకు 16వేల రూపాయలు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం జిసిసి మరియు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని నేతలంతా పెద్దఎత్తున డిమాండ్ చేశారు. జిల్లాలో షెడ్యూల్ ఏరియాతో కూడిన ఐటీడీఏను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ మార్చి 25న కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐటీడీఏ లేకపోవడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం, రోడ్ల సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. జీఓ నెంబర్ 3 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు రామారావు, ముఖలింగం, కృష్ణ, రమణ, మోహన్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలను వేగవంతం చేయండి

వీరఘట్టం, మార్చి 19 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అధికారులు పర్యటించి జరుగుతున్న గృహనిర్మాణాలను స్వయంగా పరిశీలించారు. వీటి నిర్మాణాలను స్వయంగా పరిశీలించారు. వీటి నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాలైన కుంబిడి ఇచ్ఛాపురం, గంగమ్మపేట ఆవాసంలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద చేపడుతున్న గృహనిర్మాణాలను పరిశీలించారు. గృహనిర్మాణ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అదనంగా సహాయం కూడా అందించడం జరుగుతుందన్నారు. కావున త్వరితగతిన గృహ నిర్మాణాలను చేపట్టాలని పలు సలహాలు సూచనలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ జి.రవి, ఎంపీడీఓ బి.వెంకటరమణ, పంచాయతీరాజ్ ఏఈ కళ్యాణి దుర్గ, హౌసింగ్ ఏఈ వినోద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎం.వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రధర్మంలో భాగంగా జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వక కలయిక

కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త



మండలంలోని మాతలలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణను బుధవారం మర్యాదపూర్వకంగా బేటి అయ్యారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మిత్ర ధర్మంగా అన్ని పనులు కలుపుకుని ముందుకు సాగాలని ఇరువురూ చర్చించినట్లు వారి వారి వర్గాల నుంచి అందిన భోగట్టా. దీంతో పాటు సమన్వయ కమిటీల కోసం, జిల్లాలో వుండే సమస్యలపై సుధీర్ఘ చర్చలు జరిపినట్లు తెలిసింది. భవిష్యత్తులో ఎటువంటి అభిప్రాయ బేధాలు రాకుండా మిత్ర ధర్మాన్ని పాటిస్తూ సమన్వయంతో వెళ్లడానికి అవసరమైన ముందస్తు చర్చలు జరిగాయనే చెప్పవచ్చు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తాడేల భూపతి, కొత్తూరు మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షన్ముఖరావు, బడియాల బాబూరావు, జాన్ కటారి, సుంకు ప్రసాద్, అప్పలరాజుతో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగిసిన రెండు రోజుల శిక్షణ

కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త



స్థానిక వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి కేడర్ యువతకు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శిక్షణలో భాగంగా సంస్థ కార్యదర్శి బానాల సంజీవరావు హాజరైన సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, జాబ్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, ఓటరు కార్డు, పాన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, భూమి పాస్ పుస్తకం పొందాలన్నారు. అలాగే ఆయా ఎసెన్షియల్ డాక్యుమెంట్స్ ప్రాధాన్యతల గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా మొబైల్ ఉపయోగించి జాబ్ కార్డు పనిదినములు, పేమెంట్ స్టేటస్, పోస్టల్, బ్యాంక్ లింకప్, రెవెన్యూ ల్యాండ్ 1బి, అడంగల్ పరిశీలన, గిరిభూమి పోర్టల్ పరిశీలన తదితర విషయాలపై ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వై.హారీష వివరించారు. వీటితో పాటు ఆర్ఓఎఫ్ఆర్ భూములు, రెవెన్యూ భూములు పట్టాలు పొందే విధానం, సమస్యలపై అధికమించుట గురించి ఎటువంటి డాక్యుమెంటరీ పొంది ఉండాలనే అంశంపై రిసోర్స్ పర్సన్లు బి.వెన్నెల, కె.దాసునాయుడు తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి కొత్తూరు, భామిని, సీతంపేట 3 మండలాలకు చెందిన 13 గ్రామాలు నుంచి 36 మంది యువకులు హాజరయ్యారు. శిక్షణానంతరం హాజరైన యువత గ్రామాలకు వెళ్లి ప్రజల కోసం పని చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. శిక్షణా కార్యక్రమంలో వెలుగు కార్యకర్తలు సవర రామకృష్ణ, సవర వెంకటేష్, సవర నాగేశ్వరరావు, సవర రామారావు, నిమ్మక జగదీష్, లోవ భాగ్యవతి, సవర ఆఫీసురావు, ఆరిక బాలరాజు, ఊయక మజ్జయ్య, సవర బాలరాజు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సాగు విస్తరణ, పంట వివరాలు సర్వే చేయాలి : జిల్లా డీపీఎం స్వామి నాయుడు

రేగిడి, మార్చి 19 ప్రభాతవార్త



గ్రామ సమైక్య సభ్యులు ఖరీఫ్ వ్యవసాయానికి వ్యవసాయ క్షేత్రాల్లో సాగు విస్తరణ, పంట వివరాలు సర్వే తప్పక చేయాలని ఏపీ సీఎన్ఎఫ్ సంస్థ అడిషనల్, విజయనగరం జిల్లా డిపిఎం, ఏపీ స్వామి నాయుడు, పీఈఐ సిటి గుంటూరుకు చెందిన కృష్ణప్రసాద్ అన్నారు. రేగిడి మండల కేంద్రం డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో బుధవారం గ్రామ సంఘాల సభ్యులు, సీసీలు, ఎంఎంఎస్ సంఘం ప్రతినిధులతో యాక్షన్ ప్లాన్‌పై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సంఘాల సభ్యులు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సర్వే, పిఎండిఎస్ కిట్లు శతశాతం పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో సాగు విస్తరణ, పంట వివరాలు ముందుగా సర్వే చేయాలన్నారు. ప్రతి రైతును కలిసి పంట పొలాల్లో వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. విత్తనాలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులపై రైతులకు వ్యవసాయ అసిస్టెంట్లుతో పంటల దిగుబడిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సర్వే వివరాలు గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఋతు పవనాలు రాకముందు వేసే పంటలు, వాటి ప్రయోజనాలు రైతులకు వివరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరితో పాటు ఏపీఎం బాసిన గోవిందరావు, ఎన్ఎస్ఎంటి పద్మ, కోఆర్డినేటర్, సీసీలు ఉన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్ల ర్యాలీ

### రీడింగ్ తీసాం ఇన్నాళ్లు... నేడేమో కన్నీళ్లు -ఉద్యోగ భద్రతపై ఆవేదన... 4500 కుటుంబాలను ఆదుకోండి -విద్యుత్ డీఈకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేత

నందిగాం, మార్చి 19 ప్రభాతవార్త



విద్యుత్ శాఖను నమ్ముకుని గత 15 నుంచి 20 సంవత్సరాలుగా విద్యుత్ మీటర్ బిల్లులు తీస్తున్న కాంట్రాక్ట ఉద్యోగులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ఐఆర్ మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న నేపథ్యంలో తమ జీవనోపాధి కోల్పోతున్నామని మీటర్ రీడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖకు ఆర్థిక వనరులుగా ఉన్న తమని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం శాఖాపరంగా తీసుకుంటున్న నిర్ణయాలను తాము గౌరవిస్తామని అలాగే తమ జీవనోపాధిని దృష్టిలో పెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల తాము ఉద్యోగ భృతిని కోల్పోతున్నామని చాలీ చాలని జీతాలతో విద్యుత్ శాఖని నమ్ముకుని జీవిస్తున్న తమకు న్యాయం చేయాలని మీటర్ రీడర్లు డిమాండ్ చేస్తున్నారు. కరోనా ప్రబలుతున్న విపత్కర పరిస్థితుల్లో కూడా ఇంటింటికి వెళ్లి బిల్లులు ఇచ్చిన తమను ఇప్పుడు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీడింగ్ తీసే సమయాన్ని దశల వారీగా కుదిస్తూ వచ్చిన యాజమాన్యం తమని వదల్లేదని, ప్రస్తుతం 1నుంచి 12వ తేదీకి బిల్లులు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా స్వాగతించి కష్టపడుతున్నామని వారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆరోగ్యం బాగోక పోయినా కుటుంబంలో శుభకార్యం, అశుభకార్యం జరిగినా బిల్లులు తీయాల్సిన పరిస్థితిలో ఉన్నామని బిల్ రీడర్లు వాపోతున్నారు. దీని వల్ల ఆర్థిక స్థోమత లేక మానసికంగా చాలా కష్టపడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మీటర్ రీడర్లుకు విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఎస్క్రో ఎకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవాలని మంగళవారం పలాస విద్యుత్ శాఖ డిఈకు వినతిపత్రం అందించారు. ఏఐటియుసి పలాస డివిజన్ నాయకులు చాపర వేణుగోపాల్, శ్రీకాకుళం జిల్లా మీటర్ రీడర్స్ అధ్యక్షులు ఆర్.కుమారస్వామి, మీటర్ రీడర్స్ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శు దూగాన భాస్కరరావు, పలాస డివిజన్ అధ్యక్షులు బి.ఓంకార్, పలాస డివిజన్ కార్యదర్శి కె.నరేష్, సోంపేట, పలాస సబ్ డివిజన్ మీటర్ రీడర్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## జలుమూరు కేజీబీవీలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు



జలుమూరు, మార్చి 19 ప్రభాతవార్త

జలుమూరు కేజీబీవీలో ప్రవేశాలకు ఈనెల 22 నుంచి ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ ఏ.యశోద తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి మరియు ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు, 7,8,9 తరగతుల్లో మిగులు సీట్లు భర్తీ కొరకు ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో కోరుతున్నామని తెలిపారు. మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 లోపు ధరఖాస్తులను వెబ్‌సైట్‌లో సమర్పించాలన్నారు. ఉన్నత విద్యార్హతలు, అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన, క్రమశిక్షణకు మారుపేరు కేజీబీవీ అని తెలిపారు. కేజీబీవీలు బాలికలకు అత్యంత సురక్షిత కేంద్రాలని ప్రిన్సిపాల్ యశోద తెలిపారు.

## కొమనాపల్లి, శ్రీముఖలింగంలో 'పొలం పిలుస్తోంది'



జలుమూరు, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని కొమనాపల్లి, శ్రీముఖలింగంలో బుధవారం ఏఓ కె.సురేష్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా వేసవిలో అపరాలు, నూనెగింజల పంటలు అయిన పెసర, నువ్వులు, సాగు చేయడం వలన రైతులకు అదనపు ఆదాయంతో పాటు భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడటానికి అవకాశం కలుగుతుందని అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మట్టి నమూనాల సేకరణ విధానం గూర్చి వివరించి మట్టి నమూనా పరీక్ష విశ్లేషణ పత్రం అనుసరించి ఎరువుల వాడకం ఉండాలని సూచించడం జరిగింది.మరియు రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గూర్చి దాని యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించడం జరిగింది. దీనివలన ముఖ్యంగా భూమి గల రైతులను గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా చేకూరే అన్ని ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య కలిగినటువంటి రైతులకు వర్తిస్తుందని వివరించడం జరిగింది. మరియు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటలబీమా, పంట రుణాల మీద వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, యంత్ర పరికరాల మీద రాయితీ పొందడానికి ఈ విశిష్ట గుర్తింపు కలిగిన రైతులు అర్హులవుతారని తెలియజేయడం జరిగింది. కాబట్టి రైతులు తమ వివరాలను గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవల్సిందిగా రైతులందరికీ తెలియజేయడం జరిగింది.

## నరసన్నపేటకు రానున్న సినీనటుడు ఆర్.నారాయణమూర్తి



నరసన్నపేట, మార్చి19 ప్రభాతవార్త

ఈ నెల 23వ తేదీన నరసన్నపేట మండలం కోమర్తికి ప్రముఖ సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి రానున్నారు. ఈ విషయాన్ని కోమర్తి అమరవీరుల స్మారక కమిటీ తెలిపింది. బుధవారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన కామ్రేడ్ మామిడి అప్పలసూరి వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర ఆవిష్కరణ సభకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కామ్రేడ్ సోదరులతో పాటు అప్పలసూరి అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆత్మ విశ్వాసంతో గెలుపు..



సినిమా.. ఓ రంగుల లోకం దానిలోకి ఎలా అడుగుపెడదామా అని ఆలోచించేవారే ఎక్కు. అలాంటిది విజయవంతమైన నటి అని పేరు తెచ్చుకుని, రాణిస్తున్న క్రమంలో దాన్నుంచి బయటికి రావాలని ఎవరైనా అనుకుంటారా?కానీ కీర్తన అలా చేశారు ఎందుకంటే..

కీర్తన చాలా చిన్న వయసులోనే కన్నడ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. బాలనటిగా పెద్ద హీరోలతో నటించింది. బుల్లితెరపై కూడా మెరిశారు. 32 సినిమాలు, 48 టీవీ సీరియల్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి. ఇందుకోసం జాతీయ అవార్డుతో పాటు ఎన్నో అవార్డులు అందుకున్నారు. మరెన్నో అవకాశాలు తలుపు తడుతున్నాయి, కెరీర్‌లో అత్యుత్తమ స్థాయిలో ఉండగానే నటనకు ఫుల్ స్టాప్ పెట్టి అందరినీ ఆశ్చర్య పరిచాడు. ఆమె లక్ష్యం ఐఏఎస్, నటించాలంటే స్కూల్‌కి సరిగా వెళ్లలేదు. అలాంటి సివిల్స్ సాధించడం ఎంత కష్టం? అని వారు చెప్పారు. కానీ నేను సాధించగలననే నమ్మకం ఉంది. అందుకోసం చాలా కష్టపడ్డారు. ఐదుసార్లు పరాజయాలు ఎదురైనా విశ్వాసం కోల్పోలేదు. ప్రణాళికలు మార్చుకుని సిద్ధమయ్యారు... చివరకు ఆరుసార్లు సాధించారు. రాష్ట్ర సర్వీసులో చేరేందుకు ప్రయత్నించడమే కాకుండా రెండేళ్లపాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా కూడా పనిచేశారు. ఆమె ఏడేళ్ల కృషి, ఈ విజయం, ఓర్పు, పట్టుదల, అంకితభావం, ఎవరైనా అనుకున్నది సాధించగలరు. ఒక శ్లోకానికి ఉదాహరణ. అందుకే ఓటమిని అంగీక రించని వారు తప్పక గెలుస్తారు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అది వైరల్ అవుతోంది.

# నింగి నుంచి నేలకు దిగి వచ్చెనే !

తొమ్మిది నెలల రోదసిలో చిక్కుకుపోయిన భారత సంతతి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌తో సహా మరో ఇద్దరు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. సునీతా విలియమ్స్.. ధీరత్వానికి మరో పేరు! లేదంటే ఒక వారం పాటు అంతరిక్షంలోకి వెళ్లడం ఏమిటి? 9 నెలల తర్వాత ( 286 రోజులు) తిరిగి రావడమేంటి? అనుకున్న సమయానికి భూమికి తిరిగి రాలేనని తెలిసి కూడా నిరుత్సాహపడలేదా? అందుకు శారీరకంగా, మానసికంగా సిద్ధమయ్యారు. ఆమె ఈ తొమ్మిది నెలల వ్యవధిని సద్వినియోగం చేసుకుంది మరియు ఆమె కెరీర్‌లో మరింత అనుభవం మరియు నైపుణ్యాలను సంపాదించుకుంది. అదే సునీత..! అందుకే ప్రపంచం మొత్తం ఆమెను కొనియాడుతోంది. తన సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణంతో సవాళ్లను సానుకూలంగా ఎదుర్కోగలనని నిరూపించిన సునీత జర్నీ ఎందరికో స్ఫూర్తి.

**నచ్చిందే చేయాలి!** .పెద్ద కలలు కనండి.. కష్టపడండి.. ఎంత పెద్దవారైనా.. పాజిటివ్ వ్యక్తులతో స్నేహం 'చేయండి..' అనేదే సునీత నమ్మే సూత్రం! ఒక్క మాట కాదు.. ఈ విషయాలన్నీ తన జీవితం ద్వారా నిరూపించింది. అంతరిక్ష రంగంలో పురుషాధిక్యత రాజ్యమేలుతున్న తరుణంలో ఈ రంగంలోకి రావాలని కలలు కన్నాం.. ఈ అభిరుచితో సునీత 1998లో తన చదువును ఈ దిశగానే కొనసాగించింది. ఈ తొమ్మిది అంతరిక్ష భాగమయ్యారు ఈ క్రమంలోనే గతంలో ఓసారి 195 రోజులు, మరోసారి 127 రోజులు అంతరిక్షంలో గడిపిన ఆమె. ఈ సారి అనుకోకుండా తొమ్మిది నెలల పాటు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అంతే కాదు.. ఇప్పటివరకు 9 సార్లు స్పేస్‌వాక్ చేసిన ఆమె. 62గంటల 6నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. తద్వారా ఎక్కువ గంటలు అంతరిక్షంలో నడిచిన తొలి మహిళా వ్యోమగామిగానూ నిలిచారు సునీత ఇలా మన కోరుకున్న రంగంలో అడుగుపెడితే ఇక తిరుగుండదని తన కెరీర్‌విజయాలతో నిరూపించారీ స్పేస్ ఉమన్.



**సవాళ్లే సోపానాలు !** ఎక్కడికైనా వెళ్లి నిర్ణీత సమయానికి తిరిగి రాకపోతే మనసంతా అలాగే ఉంటుంది. గతేడాది జూన్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో వారం రోజుల పాటు అంతరిక్ష యాత్రలో చేరిన సునీత.. అంతరిక్షయానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో తొమ్మిది నెలల పాటు అక్కడే ఉండాల్సి వచ్చింది. ప్రమాదవశాత్తు అక్కడే ఆగిపోయినా.. ఆమె మానసిక క్షోభకు గురికాలేదా? తన సంతోష ప్రదేశంలో ఉన్నానని సంతోషం వ్యక్తం చేశాడు. వ్యోమగాములు అంతరిక్షంలో ఎన్ని రోజులు ఉండాలో భూమిపై తగిన శిక్షణ తీసుకుంటారు. వారు ఆ ప్రయాణానికి అవసరమైన ఆహారం మరియు ఇతర వస్తువులను తీసుకువెళతారు. ఇలా నెలల తరబడి ఉండాలంటే తిండికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. బరువులేని ప్రదేశంలో శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడం ఒక సవాలు, మరోవైపు మనం ఎప్పుడు భూమి పైకి వస్తామో తెలియని పరిస్థితుల్లో మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారు. అయితే సునీత ఈ సవాళ్లను అధిగమించి ఈ తొమ్మిది నెలలు అంతరిక్షంలో ఆనందంగా గడిపింది. తాజాగా తిరుగు ప్రయాణం తర్వాత స్పేస్ మిస్ అవుతుందని ఆమె చెప్పడం గమనార్హం! అతను తన సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణాన్ని అనేక నైపుణ్యాలను సంపాదించడానికి ఉపయోగించాడు. వ్యక్తిగత జీవితంలో కానీ, కెరీర్‌లో కానీ ఎదురయ్యే సవాళ్లకు భయపడకండి... వాటిని మన లక్ష్యసాధనకు సోపానాలుగా మార్చుకుంటే మనల్ని మనం ప్రత్యేకంగా తీర్చిదిద్దుకోవచ్చు అనడానికి సునీత స్పేస్ జర్నీ నిదర్శనం.

**నిత్య విద్యార్థులారా!.** వ్యోమగామిగా దాదాపు పాతికేళ్లకుపైగా అనుభవం గడించిన సునీతకు .. అంతరిక్ష రంగంలో తెలియని విషయమంటూ ఉండకపోవచ్చు. అయినా ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సిద్ధాంతాన్ని నమ్మిన ఆమె.. తన కెరీర్‌కూ ఈ సూత్రాన్ని అప్లై చేసుకున్నారు.అందుకే నిత్య విద్యార్థిగా ఉండడానికే ఇష్టపడతానంటూ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారామె. అంతెందుకు.. తన తొమ్మిది నెలల సుదీర్ఘ అంతరిక్ష యాత్రలో కూడా ఇదే విషయం నిరూపించారు సునీత. తిరిగి భూమ్మీదకు ఎప్పుడు వెళ్లినో అన్న ఆలోచన మానేసి.. నాసా తనకు అప్పగించిన పలు విధుల్ని సమర్థంగా నిర్వర్తించారు. ఈ క్రమంలో ఐఎస్ఎస్ నిర్వహణ బాధ్యతలు చూసుకోవడం, ఏవైనా రిపేర్లు అవసరముంటే చేయడ, అంతరిక్షంలో వ్యవసాయం–భారరహిత ప్రదేశంలో శారీరక ఆరోగ్యం తదితర సుమారు 150 అంశాలపై ప్రయోగాలు, పరిశోధనలు చేశారామె. వీటి నుంచి తన కెరీర్ అభివృద్ధికి కావాల్సిన బోలెడన్ని విషయాలూ నేర్చుకున్నారు. సునీ. తద్వారా ఎంతోమందికి కెరీర్ మార్గనిర్దేశనం చేశారు.

**టీమ్ వర్క్ కావాలి! ......** ఏ ఉద్యోగమైనా సరే.. బృందంతో కలిసి పనిచేయాల్సి వస్తుంది. అయితే మనం పనిచేసే బృందంతో కలుపుగోలుగా ఉన్నప్పుడే మన వంతు పనిని పూర్తిచేయగలుగుతాం. ఇందుకు చక్కటి కమ్యూనికేషనే కీలకం అంటారు సునీత. తన అంతరిక్ష యానంలోనూ ఆమె ఈ విషయం నిరూపించారు. ఈ తొమ్మిది నెలల కాలంలో స్పేస్‌లో గడిపిన ఆమె..స్పేస్ స్టేషన్ రిపేర్లు, ఇతర అధ్యయనాలు, ఆయా అంశాలపై పరిశోధనలు.. వంటివన్నీ తనతో పాటు వెళ్లిన సహ వ్యోమగామి విల్‌మోర్ తో పాటు ఇతర వ్యోమగాములతో కలిసి నిర్వహించారు సునీత. అప్పుడప్పుడూ నాసా ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఫొటోలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం! ఇలా బృందాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగడం వల్ల ఉత్పాదకత మెరుగు పడుతుందని, పరోక్షంగా ఇది కెరీర్ అభివృద్ధికీ దోహదం చేస్తుందని తన అంతరిక్ష యాత్రతో నిరూపించారామె.

**ఆరోగ్యమే మహాభాగ్యం ! ..** వ్యక్తిగతంగానైనా, వృత్తిలోనైనా రాణించాలంటే ఆరోగ్యంగా ఉండడమూ ముఖ్యమే! అందుకే అనుకోకుండా నెలల తరబడి స్పేస్‌లో చిక్కుకుపోయినా తన ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయలేదు సునీత. అప్పుడప్పుడూ నాసా పోస్ట్ చేసే పొటోల్లో ఆమె బక్కచిక్కిపోయి నట్లుగా కనిపించేసరికి ఆమె ఆరోగ్యం గురించి చాలామంది ఆందోళన చెందారు. కానీ తాను మాత్రం అంతరిక్షంలో సంతోషంగా ఉన్నానని, తన వర్క్ ఫుట్ రొటీన్‌ని కొనసాగిస్తున్నానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారామె. ఉద యాన్నే 6.30 గంటలకు దిన చర్యను ప్రారంభించే సునీత. సుమారు రెండు గంటల పాటు వ్యాయామాలు చేసువారు. శూన్య గురుత్వాకర్షణలో ఒకచోట స్థిరంగా ఉండి వ్యాయామాలు సాధన చేయడానిక వీలు ఎఆర్ఇడిరె ఉపయో గించారామె. దీని సహాయంతో వ్యాయామాలు సాధన చేశారామె. ఇలా ఎక్క దున్నా, ఎంత బిజీగా ఉన్నా వ్యాయామానికి మాత్రం ప్రాధాన్యమివావలని అదే మనల్ని ఆరోగ్యంగా, యాక్టివ్‌గా ఉంచుతుందని చెప్పకనే చెప్పారీ స్పేస్ లవర్.



సునీత విలియమ్స్‌కు స్పేస్ సెంటరే కుటుంబం అంటారు. ఆమె ఫ్యామిలీ మెంబర్స్. ఆమెకు ఏది ఇష్టమో తమకు అదే ఇష్టం అదే చెబుతారు. తండ్రి దీపక్ పాండ్యా, తల్లి ఉర్సు లిన్ బోనీ పాండ్యా వారి ముగ్గురు సంతానంలో సునీత చిన్నది. అన్నయ్య జె.థామస్‌తో పాటు అక్క దీనా ఆరంద్ ఉన్నారు. అమెరకా లోనే జన్మించిన సునీత చదువు అంతా అక్కడే సాగింది. చదువు పూర్తయ్యాక తండ్రి దీపక్ పాండ్యా సూచనలతో అమెరికన్ నేవీలో జాయిన అయ్యారు. నేవీలో పనిచేస్తున్న సమయంలోనే మైఖేల్ జె.విలియమ్స్‌తో పరిచయం స్నేహంగా మాకింది, వివాహ బంధంతో ఒక్కటై 20 ఏళ్లుగా కలిసి జీవిస్తున్నారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్ శివారులో నివసిస్తున్నారు. ఈ జంటకు పిల్లలు లేరు. ఒక అమ్మాయిని దత్తత తీసుకోవాలని ఉందని చెప్పే సునీతకు పెంపుడు కుక్క గార్బీ అంటే చాలా ఇష్టం. గార్బీతో ఉన్న ఫొటోలను సునీత తరచు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉంటుంది. 2006లో మొదటిసారి తనతో పాటు భగవద్గీతను అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లింది. 2012లో ఎం సింబర్ తీసుకెళ్లినట్టు చెప్పిన సునీత గణేష్ విగ్రహాన్ని ఎప్పుడూ తనకు తోడుగా తీసుకెళుతుందట. సునీత విశ్వాసాలకు విలియమ్స్ మద్దతు ఇస్తారు. ▫

## నయా మీనాకారి నగలు

### ఫ్యాషన్ ష్యాషన్









నేటి తరాలు మారినా కొన్ని మాత్రం బోర్ అనిపించవు. వాటిల్లో మీనాకారి నగలు ఒకటి. అందుకే పెళ్లయినా వేడుకలైనా చాలామంది మగువల మనసు వీటివైపే మళ్లుతుంది. సంప్రదాయ లుక్‌ని ఇస్తూనే భారీతనాన్నీ అందించడం మీనాకారి ప్రత్యేకత. అసలు దీని అర్థమేంటో తెలుసా? పర్షియన్ భాషలో 'మీనా' అంటే స్వర్గం అని అర్థమట. మొత్తంగా స్వర్గపు అందాల్ని పొదగడమనే భావం స్ఫురిస్తుంది. అక్కడి ఆ అందం మొగలుల కాలంలో దేశానికి పరిచయమైంది. శతాబ్దాల నాటిదైనా ఇప్పటికీ అలరిస్తూనే ఉంది. బంగారం, వెండి, కాపర్ లోహాలపై భిన్నరంగుల ఎనామిల్‌ను తీర్చిదిద్దడం మీనాకారి ప్రత్యేకత. పూలు, నెమళ్లు, క్లాసిక్ మోటిఫ్‌ల్లో ఇమిడి నగకే ప్రత్యేకత తెస్తుంది. ఇప్పుడు వివాహాల్లేవు. బంగారం, వెండి ధరలా.. ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటప్పుడు వీటి ప్రస్తావన ఎందుకు అనిపిస్తోందా? దుస్తులేవైనా, సందర్భమేదైనా ఎన్నో కొన్ని నగలు మేనిపై మెరవాలినసందే కదా! పైగా ఇప్పుడంతా కాంటెంపరరీ ఫ్యాషన్ జ్యూయెలరీలదే హవా. తాజాగా మీనాకారి వాటిల్లోకీ అడుగు పెట్టింది. ఈ నగలన్నీ అవే. దిద్దులు జుంకాలు, చెయిన్లు, ఉంగరాలు, బ్రేస్‌లెట్లు, నెక్లెస్‌లు.. అంతెందుకు, రోజువారీ నల్లపూసల్లోనూ ఇలా ట్రెండీగా అమరిపోయింది. జిర్కాన్ వంటి సెమీ ప్రీషియస్ రాళ్లు నగలకు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి కదూ! నేటితరం అమ్మాయిల మనసునీ బడ్జెట్‌నీ దృష్టిలో పెట్టుకొనిమరీ కాపర్, తేలికపాటి వెండి, రోజ్ గోల్డ్‌ల్లో తీసుకొస్తున్నారు. ఈ నయా అందాలు మీ మనసూ దోచినట్టున్నాయే! ఇంకేం ట్రెండీ నగలతో మేనిని మెరిపించేండి మరి.

## కలర్‌ఫుల్ క్యారెట్ లడ్డు



మామూలుగా రవ్వ లడ్డూ, డ్రై ఫ్రూట్ లడ్డూ చాలాసార్లు చేస్తాం. ఈ రెండూ కలిపి చేస్తే దానికి క్యారెట్ కూడా వేస్తే బాగుంటు ఎప్పుడూ పాతది కాదు.. కొంచెం. ప్రయోగాలు చేస్తే ఇంట్లో ఉన్నవన్నీ తింటారు. అందుకే ఇలా ప్రయత్నిం చాను. ఇందుకోసం ముందుగా అరకప్పు జీడిపప్పు, మరో అరకప్పు బాదంపప్పులను నేతిలో వేయించి పొడి చేసుకోవాలి. కడాయిలో సరిపడా నెయ్యి వేసి కప్పు రవ్వ వేసి, కప్పు క్యారెట్ తురుము వేసి వేయించాలి. పచ్చి వాసన పోయిన తర్వాత.. అరకప్పు కొబ్బరి, ఒకటిన్నర కప్పు పంచదార, అర చెంచా యాలకులపొడి, రుబ్బిన జీడిపప్పు, బాదంపొడి, పిస్తా. ఈ మిశ్రమం కాస్త వెచ్చగా ఉండగానే నిమ్మకాయ సైజు ముక్కలుగా చుట్టుకోవాలి. అంతే.. అరగంటలో డ్రై ఫ్రూట్స్, క్యారెట్, రవ్వ లడ్డు రెడీ.ఇది బలమూ రుచే కాదు.. పిల్లలకు ఆకర్షణీయం గానూ కనిపి స్తుంది. ▫

## వ్యసన పరుడిని మరచిపోండి !



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న : నేను తొమ్మిదవ తరగతి నుంచి ఒక అబ్బా యిని ప్రేమిస్తున్నాను. నేను ఇప్పుడు బిటెక్ ఆఖరు సంవత్సరం చదువుతున్నాను. అతను ఇంటర్ ఫెయిల్ అయ్యారు. గంజాయి వ్యసనానికి అలవాటు పడ్డారు. అలాగే గంజాయి కూడ అమ్ముతున్నారు. ఈ విషయాలు ఈ మధ్య తెలిసాయి. అయినా నా పట్ల చాలా ప్రేమగా ఉన్నారు. మేమిద్దరం అప్పుడప్పుడు కలసి సినిమాలకు వెళుతుంటాము. కొన్ని సందర్భాలలో శారీరకంగా కూడ దగ్గర అయ్యాము. ఈ నేపథ్యంలో ఇద్దరం పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాము. అయితే మా విషయం మా అమ్మా నాన్నలకు తెలిసిపోయింది. దీంతో వారు నన్ను మందలించారు. అయితే మేజర్‌ను అయిన నేను నాకు ఇష్టం అయిన వ్యక్తిని పెళ్లి చేసుకుంటాను. అంటూ పట్టుపడ్డాను. దీంతో మా అమ్మ నాన్న బలవంతంగా చదువు మాన్పించి నన్ను దాదాపుగా ఇంటిలో బందీగా చేశారు. బయటికి వెళ్ళనివ్వడం లేదు. సెల్ ఫోన్ తీసేసుకున్నారు. ఆ అబ్బాయి పలుసార్లు నన్ను కలవడానికి ప్రయత్నించగా నిరోధించారు. 10 రోజుల క్రితం అతను రహస్యంగా మా ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో అమ్మా, నాన్న పెళ్లికి వెళ్ళారు. నన్ను తనతో వచ్చేయమని బలవంతం చేశాడు. అయితే నేను భయపడి వెళ్లడానికి సమ్మతించలేదు. మా పెద్దవారిని వప్పించి పెళ్లి చేసుకుంటానని ఒట్టుపెట్టాను. దీనితో అతని నమ్మి వెళ్ళిపోయారు. మరుసట రోజు అమ్మకు చెప్పి ఒప్పించే ప్రయత్నం చేశాను. ఆమె ససేమిరా సమ్మతించలేదు. అతనికి చదువు, సంస్కారం లేదని పైగా వ్యసనపరుడు అయిన అతనితో కలిసి సుఖ పడటం కష్టమని చెప్పింది. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న పుటకి అతనికి ఉన్న తాగుడు వ్యసనం వల్ల తాను నరకం అనుభవిస్తున్నాని చెప్పింది. చాలా సార్లు ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించానని, అయితే నా కోసమే బతుకుతున్నాని కనీళ్ళు పెట్టుకు న్నది. ఇప్పుడు నేను మానసిక సంఘర్షణకు గురవుతున్నాను. ప్రేమించిన వ్యక్తికి వ్యసనాలు ఉన్నత మాత్రాన వదిలిపెట్టలని ఆయనకు నేను ఇచ్చిన మాట వేసిన ఒట్టు మరవాలా? లేక తల్లి మాట వినాలా అర్థం కాకుండా ఉంది. ఈ దశలో నాకు పరిష్కార మార్గం చెప్పండి.**



**- ఒక సోదరి, చెన్నై.**

**జవాబు :** అమ్మా, మీ మానసిక సంఘర్షణ అర్థం అయింది. నిజానికి మీది ప్రేమ అనడం కంటే తెలిసీ తెలియని వయసులో కలిగిన వ్యామోహం అనవచ్చు. నిజలమైన ప్రేమ అయినప్పటికి గంజాయి వ్యసనానికి అలవాటు పడి, అక్రమంగా గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పెళ్లి చేసుకోవడం మూర్ఖత్వం. ప్రేమించిన వ్యక్తిని పెళ్ళిడితే జీవితం సుఖంగా సాఫీగా ఉంటుందని భావిస్తారు. అయితే వ్యసనపరుడు, అసాంఘిక కార్యకలాపాలు చూసే వ్యక్తిని పెళ్ళడితే జీవితం నరక ప్రాయం అవుతుంది. అనడంలో సందేహం లేదు. గంజాయి బానిసల పరిస్థితి సైకోసిస్ రుగ్మతతో బాధపడే వారిలా ఉంటుంది. గంజాయి దొరక్కపోతే వితంగా ప్రవర్తిస్తారు. ఎంతటి నేరమైనా చేయడానికి, ఎంతకైనా దిగజారడానికి సిద్ధం అవుతారు. మాటిచ్చాను, ఒట్టుపెట్టాను అంటున్న మీరు, మీ కోసం వ్యసనాన్ని మానేసి, అక్రమాలకు స్వస్తి చెప్పమని అడగండి. అతనిలో మార్పు వస్తుందేమో పరిశీలించండి. మిమ్మల్ని వదులుకుంటాడేమో కాని వ్యసనాన్ని ఒదులుకోడు. ఒక వేళ డి అడిక్షన్ చికిత్స చేసి మాన్పించినా పూర్తిగా బాగుపడుతాడని చెప్పలేము. కాబట్టి ఊహలు మాని వాస్తవికంగా ఆలోచించండి. మీ అమ్మ బాధను ప్రేమను అర్థం చేసుకోండి అతన్ని మరచిపోయి చదువు పూర్తిచేయడానికి ప్రయత్నం చేయండి. మీ కాళ్లపై మీరు నిలబడి తగిన వ్యక్తిని పెళ్లి చేసుకోండి, వ్యవనపరుడితో పెళ్ళి నరక ప్రాయం అని గుర్తించండి. ▫

**వ్యథ**

## అరటిపండు ఎంత మంచిదో !



ఇది ఏడాది పొడవునా అందుబాటులో ఉండేది. ఇది ఎంత మేలు చేస్తుందంటే, ఇది ఖచ్చితంగా అరటిపండు, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, రిబోఫ్లేవిన్, ఫోలేట్, కొవ్వు, బి6, సివిటమిన్‌లతో కూడిన మంచి పోషకాహారం. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బులు రానివ్వవు, మనసుకు సంతోషాన్నిస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు నొప్పి, వాపులను తగ్గిస్తాయి. ఇవి మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్మోన్లను నియంత్రిస్తుంది. అరటిపండు కిడ్నీ సమస్యలను నివారిస్తుంది. వ్యాయామం తర్వాత అరటిపండు తినడం అలవాటు చేసుకుంటే నీరసం తగ్గి తక్షణ శక్తి వస్తుంది. ఇంత మేలు చేసే అరటిపండు కూడా చాలా రుచిగా ఉంటుంది కాబట్టి ఇష్టం వచ్చినట్టు తినొచ్చు. మీరు దీన్ని ఓట్ మీల్, మిల్క్ షేక్స్, స్మూతీస్ మరియు సలాడ్‌లకు జోడించవచ్చు. మీరు స్వీట్లు కూడా చేయవచ్చు. ఈ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, మీరు అలెర్జీలు, ఆస్తమా లేదా సైనస్ సమస్యలతో బాధపడుతుంటే, మీరు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. ▫

## స్మరణమాత్ర ప్రసన్నాయ



**ఆధ్యాత్మికం**



ఎవరైనా సంబంధం ఉండనిదే ఒకరు ఇంకొకరి వద్దకు పోరు అంటారు సాయిబాబా. ఎవరు ఎవరినైనా కలిసినా, ఆ సందర్భంలో ఏమి మాట్లాడుకోవాలో ముందుగానే నిర్ణయమై ఉంటుంది. ఎంతవరకు మాట్లాడాలో అంతే మాట్లాడటం జరుగుతుంది. వీసం ఎక్కువ, తక్కువ పలకటం జరగదు. ఒక సాయి భక్తుడు వేరెవరైనా బాధలలో ఉంటే, సాయిని గూర్చి తెలపటం జరుగుతుంది. అలాతెల్పటం కూడా సాయి నిర్ణయమే. అనంతపురంలో సుప్రసిద్ధ వకీలు శ్రీమల్లి రెడ్డి. ఈయన చాలా కాలం నుండి సాయి భక్తుడే. మల్లరెడ్డి సాయి భక్తుడు కాక ముందు నుంచే స్వామి కేశవయ్య సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసే వారు. అవినీతి పరులైన ఉద్యోగులంటే ఆయనకు గిట్టేది కాదు. అటువంటి వారిని సహించే వారు కాదు. తోటి ఉద్యోగులలో చాలా మందికి వీరంటే సరిపడేది కాదు. కుటుంబంలో అనారోగ్యం, ఉద్యోగులతో శతృత్వంతో ఈయనకు మనశ్శాంతి లేకుండా పోయింది. మల్లిరెడ్డి ధర్మవరం వెళ్లినప్పు డల్లా ఆయనతో స్టేషన్‌కు వెళ్లి అనంతపురం రైలు కదిలే వరకు మాట్లాడుకునే వారు. అదేమి చినరతమో గాని మల్లి రెడ్డిస్వామి కేశవయ్య స్టేషన్ వరకు వెళ్ళారు. ఇక రైలు కదుల్తుంది అనగా 'సాయి బాబాను పూజించు', నీ కష్టాలు తీరును అన్నారు. మల్లరెడ్డి మొదటిసారిగా సాయిబాబా పవిత్ర నామం ప్రథమంగా ఆ రోజే విన్నారు స్వామి కేశవయ్యగారు. సాయిబాబా గూర్చి ఆలోచిసూనత ఇంటికి వచ్చి భార్యతో సాయిబాబా పటం తెప్పించుకొని పూజ చేద్దాం అన్నారు. ఆశ్చర్యం ఆ రాత్రే సాయి స్వప్నంలో ప్రత్యక్షమై నాలుగైదు నిమిషాలు దర్శనమిచ్చారు. ఆయనకు బ్రహ్మానందం కలిగింది. మరునాడే షిరిడీ నుంచి సాయి సంస్థాన్ వారు పంపిన సాయి ఫొటో వచ్చింది. మరో రెండు రోజులకు ఊదీ వచ్చింది. అసలు సంస్థాన్ వారికి అప్పటివరకు స్వామి కేశవమయ్య ఎవరో తెలియదు. అయితే షిరిడీ నుండి సాయి పటము, ఊదీ ఎలా వచ్చాయి? అదే సాయి మహిమ !

**- యం.పి.సాయినాథ్**

